www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక


ప్రతి గ్రామం లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు



3

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 249 | శనివారం | 08- 02 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

# జగన్‌కు స్ట్రాంగ్ కౌంటర్



- ఆంధ్రప్రదేశ్‌లో హాట్ టాపిక్‌గా మారిన విజయసాయిరెడ్డి
- జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై విజయసాయిరెడ్డి ఘాటు స్పందన
- క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదు
- సోషల్ మీడదియా ఎక్స్ వేదికగా విజయసాయిరెడ్డి గట్టి కౌంటర్

తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయాలు అనుహ్యంగా మలుపు తిరుగుతున్నాయి. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ నేతలు ఒక్కొక్కరుగా చేజారుతున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల రాజ్యసభ ఎంపీ పదవితోపాటు రాజకీయాల నుంచి తప్పుకున్న వైసీపీ సీనియర్ నేత విజయసాయిరెడ్డి మరోసారి హాట్ టాపిక్‌గా మారారు. వైసీపీకి ఆయన గుడ్ బై చెప్పేయడంపై ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. సోషల్ మీడదియా ఎక్స్ వేదికగా గట్టి కౌంటర్ ఇచ్చారు. ముఖ్యంగా తన క్యారెక్టర్‌పై వైఎస్ జగన్ చేసిన కామెంట్స్‌కు సాయిరెడ్డి ఇచ్చిన రిప్లై సంచలనంగా మారింది. వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదన్నారు విజయసాయిరెడ్డి. భయం అనేది తనలో ఏ అణువు అణువు లోను లేదన్నారు. కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నానని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదు. భయం అనేది నాలో ఏ



అణువు అణువు లోను లేదు కాబట్టే రాజ్యసభ పదవిని, పార్టీ

2

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై కీలక ప్రకటన



తొలిఅడుగు, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి సంబంధించిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై గత ఏడాది జూన్ నుంచి కూటమి సర్కార్ ఊరిస్తూనే ఉంది. అదిగో ఇదిగో అంటూ కాలం సాగదీస్తుంది. మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబుతో పాటు విద్యామంత్రి నారా లోకేష్ కూడా రోజుకో ప్రకటన ఇస్తూనే ఉన్నారు. తాజాగా ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు మరోమారు ఆసక్తికర ప్రకటన చేశారు. కేబినెట్ భేటీ ముగిసిన

2

## విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్న మోదీ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : విద్యార్థులకు పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వినూత్న శైలిలో వారితో శుక్రవారం ముఖాముఖీ సంభాషించారు. పరీక్షలకు సంబంధించిన అనుమానాలు, వత్తిడి, ఆందోళనకు సంబంధించి విద్యార్థులతో ఆయన ముచ్చటించి వారిలో ఉత్సాహాన్ని, ఆత్మస్థైర్యాన్ని నింపారు. తన స్కూల్ డేస్‌లో ఎదురైన అనుభవాలను వారితో పంచుకున్నారు. "పరీక్షా పే చర్చా" ఎనిమిదో

2


## ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసు కుంటున్నాయన్నారు. ఓటు కోసం నమోదుచేసుకున్నవారి సంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ

2

## శక్తివంతమైన దేశాల జాబితాలో భారత్



తొలిఅడుగు డెస్క్ : ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిన భారతదేశం 3వ స్థానం కోసం వడివడిగా పరుగులు పెడుతోంది. అయితే మిగతా ప్రపంచంపై ఆధిపత్యం లేదా ప్రభావం చూపాలంటే కేవలం ఆర్థిక శక్తి మాత్రమే సరిపోదు. సైనిక సంపత్తి, వ్యూహాత్మక దౌత్యం ఇంకా అనేకాంశాల్లోనూ ఆధిపత్యాన్ని చాటితేనే శక్తివంతమైన దేశాల జాబితాలో చోటు దక్కుతుంది. ఇప్పుడు భారత్ ప్రపంచంలోని శక్తివంతమైన టాప్-10 దేశాల సరసన నిలిచింది. ప్రతియేటా వివిధ సంస్థలు వివిధ అంశాలను పరిగణలోకి

2

## పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఇండియన్ ఆర్మీ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : జమ్మూకాశ్మీర్‌లో శుక్రవారం సుమారు 12 మంది పాక్ ఉగ్రవాదులు హతమయ్యారు. కృష్ణా ఘాటీ సెక్టార్ వద్ద ఏడుగురు పాక్ ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. భారత సైనిక శిబిరంపై ఉగ్రవాదులు ఆకస్మిక

2

## కేబినెట్‌పై కాదు కార్యవర్గంపై కసరత్తు



తొలిఅడుగు, న్యూఢిల్లీ : పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ చర్చలు జరుపుతోన్నారు. అందులోభాగంగా రాష్ట్రానికి చెందిన

2

## కులగణనలో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలి



తొలిఅడుగు, హైదరాబాద్ : కులగణనలో ఏ తప్పుల లేవని, ఏవైనా తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. బిసిలకు 42 శాతం సీట్లు ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని, సబ్‌ప్లాన్, పథకాల రూపకల్పనకు ఈ సర్వే ఉపయోగపడుతుందని స్పష్టం చేశారు. కరీంనగర్‌లో పొన్నం మీడియాతో మాట్లాడారు. కులగణన భారత దేశం మొత్తం చేయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారన్నారు. వెనుకబడిన వర్గాలకు

2

## ప్రధాని మోడీతో అక్కినేని ఫ్యామిలీ



తొలిఅడుగు, న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీని అక్కినేని ఫ్యామిలీ మర్యాదపూర్వకంగా కలిసింది. శుక్రవారం పార్లమెంట్‌లో కింగ్ నాగార్జున దంపతులు, నాగ చైతన్య దంపతులతోపాటు అక్కినేని కుటుంబ సభ్యులు, మాజీ ఎంపీ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రధానిని కలిశారు. ఈ సందర్భంగా

2

## 19 మంది హైకోర్టు జడ్జిల ఫోన్ల ట్యాపింగ్




తొలిఅడుగు, హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ కేసులో నింది తులు తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) పల్లె నాగేశ్వర్‌రావు హైకోర్టుకు తెలిపారు. తెలంగాణ హైకో ర్టుకు చెందిన 19 మంది జడ్జిలు, ఒక సుప్రీంకోర్టు జడ్జి ఫోన్లను ట్యాప్ చేశారని చెప్పారు. ఈ కేసులో ఏ-6గా ఉన్న ప్రైవేట్ న్యూ స్ చానల్ ఎండీ శ్రవణ్‌కుమార్‌రావుకు ఎట్టిపరిస్థి తుల్లోనూ బెయి ల్ ఇవ్వొద్దని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుతో తనకెలాంటి సంబ ంధం లేదని, తానొక జర్నలిస్టునని, పోలీసులు పెట్టిన సెక్షన్లు తనకు వర్తించవని పేర్కొంటూ శ్రవణ్‌కుమార్‌రావు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ కె.సుజన ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది.

## ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు

మొదటిపేజీ తరువాయి

నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెల్లలో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నారు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్రదాగి ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు.

## విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్న మోదీ

మొదటిపేజీ తరువాయి

ఎడిషన్‌లో భాగంగా ఢిల్లీలోని సుందర్ నర్సరీ విద్యార్థినీ విద్యార్థులతో మోదీ సంభాషించారు. ప్రధాన మంత్రి తన స్కూల్ రోజుల్లో ఎదురైన కొన్ని అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. "నేను స్కూలులో చదువుతున్నప్పుడు నా చేతిరాత (హ్యాండ్ రైటింగ్) మెరుగుపరచేందుకు టీచర్లు చాలా కృషి చేశారు. టీచర్లు చేతిరాతలో నిపుణులో కానీ నేను అంతగా కాదు" అని మోదీ నవ్వుతూ చెప్పారు. ప్రధానితో సమావేశం కావడం పట్ల విద్యార్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఒక ప్రధానితో మాట్లాడుతున్నట్టు తమకు అనిపించలేదని, ఆయన ఒక స్నేహితుడిగా తమతో సంభాషించారని విద్యార్థులు చెప్పారు. కేరళ, పంజాబ్, బీహార్, త్రిపుర సహా పలు రాష్ట్రాల విద్యార్థులతో మోదీతో ముఖాముఖిలో పాల్గొన్నారు.

ఒక విద్యార్థి తన "దిల్ కా బాత్" చెప్పేందుకు ఎక్స్‌ప్రెస్‌లో వచ్చానని చెప్పడంతో మోదీ తడుముకోకుండా సమాధానం ఇచ్చారు. "నేను నా మనసులో మాటల చెబుతాను. నవ్వు నీ 'దిల్ కే బాత్' చెప్పు" అన్నారు. విద్యార్థులకు ప్రధాన విలువైన సూచనలు ఇస్తూ, పరీక్షలు వస్తున్నాయని ఆందోళన పడవద్దని, ఎలాంటి ఆందోళన లేకుండా చక్కగా పరీక్షలు రాయాలని అన్నారు.

ఈ ఏడాది 'పరీక్షా పే చర్చా' వినూత్న ఫార్మెట్‌లో, స్టయిల్‌లో నిర్వహిస్తున్నారు. బోర్డు పరీక్షల్లో కూర్చునే విద్యార్థులతో మరికొందరు ప్రముఖులు కూడా ముఖాముఖి ముచ్చటిస్తున్నారు. వీరిలో దీపికా పదకొనే, మేరీ కోమ్, అవని లేఖరా, రుజుట దివేకర్, సోనాలి సబర్వాల్, ఫుడ్‌ఫార్మర్, విక్రాంత్ మస్సే, భూమి పెడ్నేకర్, టెక్నికల్ గురూజీ, రాధికా గుర్తా తదితరులు విద్యార్థుల సాధికారత జర్నీలో పాలుపంచుకుంటున్నారు. విద్యార్థులతో ప్రధాని మోదీ ఏటా ముఖాముఖీ జరిపే ఈ ఈవెంట్‌ను టౌన్ హాల్ ఫార్మెట్‌లో భారత్ మండపంలో స్కూల్ ఎడ్యుకేషన్ అండ్ లిటిరసీ డిపార్ట్‌మెంట్ నిర్వహిస్తోంది. ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులతో సంభాషించిన "పరీక్షా పే చర్చా" 8వ ఎడిషన్ ఫిబ్రవరి 10వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రసారమవుతుంది.


## శక్తివంతమైన దేశాల జాబితాలో భారత్

మొదటిపేజీ తరువాయి

తీసుకుని ఈ ర్యాంకింగ్స్ విడుదల చేస్తుంటాయి. అందులో ఫోర్బ్స్ సంస్థ విడుదల చేసే ర్యాంకింగ్స్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. ప్రపంచం 2025లోకి అడుగుపెట్టి నెలరోజులు దాటిన నేపథ్యంలో ఈ ఏడాది అత్యంత శక్తివంతమైన దేశాల జాబితాను విడుదల చేసింది. అంతర్జాతీయ వేదికపై ఏ దేశం ఎక్కువ ప్రభావాన్ని కలిగి ఉందో ఈ ర్యాంకింగ్స్ ద్వారా తెలుస్తుంది. ఈ దేశాలు తరచుగా వాటి బలమైన ఆర్థిక వ్యవస్థలు, అధునాతన సాంకేతిక సామర్థ్యాలు, బలీయమైన సైనిక బలం, వ్యూహాత్మక భౌగోళిక రాజకీయ స్థానాల ద్వారా ర్యాంకింగ్స్‌లో టాప్-10 స్థానాలను ఆక్రమించాయి. అంతర్జాతీయ విధానాలను రూపొందించడం నుంచి ఆవిష్కరణలు, వాణిజ్యాన్ని నడిపించడం వరకు, ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాలు ప్రపంచ వ్యవహారాల దిశను నిర్దేశించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఆధునిక ప్రపంచం గతిశీలతను అర్థం చేసుకోవడానికి వాటి ప్రభావాన్ని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే వాటి నిర్ణయాలు, చర్యలు భూగోళంపై అన్ని ఖండాలలో ప్రతిధ్వనిస్తాయి, లెక్కలేనన్ని జీవితాలను ప్రభావితం చేస్తాయి, ప్రపంచ భవిష్యత్తును రూపొందిస్తాయి. ఫోర్బ్స్ విడుదల చేసిన సూపర్ పవర్స్ జాబితాలో శరవేగంగా వృద్ధి చెందుతున్న భారతదేశం స్థానం ఎక్కడ ప్రపంచంలో ఏ దేశం అగ్రస్థానంలో నిలిచింది? ఏ దేశం పైపైకి దూసుకెళ్తోంది.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌పై కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి




తర్వాత ఆయన మంత్రులతో మాట్లాడుతూ.. వచ్చే మూడు నెలలు జనంలోకి వెళ్లే పథకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో జనాల్లోకి వెళ్లేలా కార్యచరణ రూపొందించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోనే తల్లికి వందనం పథకం అమలు చేయాలని, ఏప్రిల్‌లో మత్స్యకార భరోసా ఇవ్వడంపై దృష్టి పెట్టాలని మంత్రులకు సూచించారు. అలాగే కొత్త విద్యాసంవత్సరం ప్రారంభంలో బడులు తెరిచే నాటికి డీఎస్సీ పోస్టులు భర్తీ చేయాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు పెరగటానికి వీల్లేదని సీఎం తేల్చి చెప్పారు. రానున్న రోజుల్లో విద్యుత్ ఛార్జీలు వీలైతే తగ్గాలే తప్ప పెరగటానికి వీల్లేదన్నారు. విద్యుత్ సంస్కరణల్లో భాగంగా 7.5 లక్షల ఉద్యోగాల హామీని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎన్ని పెట్టుబడులు అమల్లోకి వచ్చాయో ఎప్పటికప్పుడు పరిశీలించి అందుకు తగ్గట్టు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా డీఎస్సీ నియామకాలు పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. నకిలీ రిజిస్ట్రేషన్లను అరికట్టేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. అలాగే సన్న బియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై కేబినెట్‌లో చర్చ జరిపారు. మెనూలో చేసిన మార్పులపై సమావేశంలో లోకేశ్ మాట్లాడుతూ.. ప్రాంతాల వారీగా పిల్లలు ఇష్టపడి తినే విధంగా మెనూలో మార్పులు చేసినట్లు పేర్కొన్నారు.

## పాక్ ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఇండియన్ ఆర్మీ

మొదటిపేజీ తరువాయి

దాడికి పాల్పడ్డారు. దాడి చేసి కృష్ణా ఘాటీ సెక్టార్‌లోకి ప్రవేశించేందుకు యత్నించారు. అయితే వారి చొరబాటు ప్రయత్నాలను భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ఆకస్మిక దాడి చేసిన పాక్ ఉగ్రవాదులపైకి ఎదురుకాల్పులు జరిపారు. ఈ దాడుల్లో ఏడుగురు ఉగ్రవాదులు మృతిచెందారు. మరోవైపు జమ్మూకాశ్మీర్ పూంచ్ జిల్లాలోని బత్తల్ సెక్టార్‌లో ల్యాండ్‌మైన్ పేలి ఐదుగురు పాక్ ఉగ్రవాదులు మరణించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి భారత వైపునకు ఉగ్రవాదులు కంచె దాడుతున్న సమయంలో మందుపాతర పేలింది. ఓ ఉగ్రవాది ల్యాండ్‌మైన్ మీద కాలివేయడంతో ఈ సంఘటన జరిగిందని అధికారిక వర్గాలు తెలిపాయి. ఉగ్రవాదుల వద్ద ఐఈడీ కూడా ఉందని ల్యాండ్‌మైన్‌తోపాటు ఐఈడీ కూడా పేలిపోయినట్లు వెల్లడించారు. భారత్‌లోకి ఉగ్రవాదులు ప్రవేశించకుండా ఇండియన్ ఆర్మీ.. లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద వివిధ ప్రాంతాల్లో ల్యాండ్ మైన్లు ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలోనే అక్రమంగా ప్రవేశిస్తున్న ఉగ్రవాదులు మృతిచెందినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు.

## కేబినెట్‌పై కాదు కార్యవర్గంపై కసరత్తు



మొదటిపేజీ తరువాయి

కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరుపుతున్నారు. ఆ క్రమంలో ఇప్పటికే పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండ వచ్చన్న కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి. వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఒకరు మాదిగ, ఒకరు ముస్లిం, ఒకరు లంబాడి, ఒకరు రెడ్డి వర్గాలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే 15 నుంచి 20 మందిని పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించే అవకాశముంది. అదే విధంగా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులపై కూడా నేతలు ఈ సందర్భంగా కసరత్తు చేస్తున్నారు.

## జగన్‌కు స్ట్రాంగ్ కౌంటర్

మొదటిపేజీ తరువాయి



పదవుల్ని మరి రాజకీయాలనే వదులుకున్నా వైసీపీ అధినేత వైఎస్ జగన్ గురువారం(ఫిబ్రవరి 6) మీడియాతో మాట్లాడుతూ.. పార్టీకి వరుసగా గుడ్ బై చెబుతున్న నేతల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. సాయిరెడ్డి కావచ్చు.. వెళ్లిపోయిన ఇతర నేతలు కావచ్చు, వెళ్లబోయే వాళ్లు కావచ్చు, ఎవరికైనా వ్యక్తిత్వం ముఖ్యమని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బెదిరింపులు, ప్రలోభాలు కామన్‌గా ఉంటాయని వాటికి నిలబడిన వాళ్లనే ప్రజలు గుర్తు పెట్టుకుంటారని వైఎస్ జగన్ అన్నారు. ప్రత్యర్థి పార్టీల బెదిరింపులకు భయపడి వెళ్లిపోయిన వాళ్లను జనం పట్టించుకోరని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఓపిక అవసరమన్నారు. పార్టీలు మారే వారికి గౌరవం ఉండదని జగన్ అన్నారు. క్యారెక్టర్, క్రెడిబిలిటీ ఉండాలని ఆయన పేర్కొన్నారు.

ఈ నేపథ్యంలోనే తాజాగా విజయసాయిరెడ్డి ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఓ పోస్టు షేర్ చేసిన సాయిరెడ్డి.. ఎక్కడా జగన్ పేరెత్తకుండానే చెప్పాల్సింది సూటిగా చెప్పేశారు. వ్యక్తిగత జీవితంలో కూడా విలువలు, విశ్వసనీయత, క్యారెక్టర్ ఉన్న వాడిని కాబట్టే, ఎవరికి ఎలాంటి ప్రలోభాలకి లొంగలేదన్నారు. ఇదిలావుంటే, విజయసాయిరెడ్డి కంటే ముందే వైసీపీకి, రాజ్యసభ పదవికి రాజీనామా చేసిన మోపిదేవి వెంకటరమణ కూడా ఇలాగే రియాక్ట్ అయ్యారు. జగన్ ప్రెస్‌మీట్‌లో తమపై జగన్ వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. తాను ప్రలోభాలు, ఒత్తిళ్లకు లొంగే వ్యక్తిని కాదని స్పష్టం చేశారు. అలా లొంగే వ్యక్తినే అయితే తనపై కేసులు ఉండేవి కాదని గుర్తు చేసుకున్నారు. ఈ విషయాలన్నీ జగన్‌కి కూడా తెలుసన్నారు. తాను ఎందుకు పార్టీని వీడాల్సి వచ్చింది.. అప్పుడే వివరంగా చెప్పామని మోపిదేవి స్పష్టం చేశారు.

### ప్రధాని మోదీతో అక్కినేని ఫ్యామిలీ

మొదటిపేజీ తరువాయి

అక్కినేని నాగేశ్వరరావు జీవిత చరిత్రను ప్రధాని చేతుల మీదుగా ఆవిష్కరించారు. ప్రస్తుతం మోదీని కలిసిన అక్కినేని ఫ్యామిలీ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా, ఇటీవల 'మన్ కీ బాత్' కార్యక్రమంలో లెజెండరీ నటుడు అక్కినేని నాగేశ్వరరావు గురించి ప్రధాని మోదీ ప్రస్తావించిన సంగతి తెలిసిందే.

### కులగణనలో తప్పులు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలి

మొదటిపేజీ తరువాయి

అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకుంటామా? అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి కులగణన చేయాలనే డిమాండ్ ఉందని, ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పక్కాగా పూర్తి చేసిందని పొన్నం కొనియాడారు. తెలంగాణ ప్రజలు ఇష్టపూర్వకంగా సమాచారం ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు సర్వేలో పాల్గొనలేదని, ఆవహేళన మాత్రం చేశారని ధ్వజమెత్తారు. సర్వేలో పాల్గొన్న వాళ్లకే మాత్రమే కులగణనపై మాట్లాడే అవకాశం ఉంటుందని చురకలంటించారు. బీఆర్ఎస్ నేతలు వెనుకబడిన వర్గాలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కులగణన చేయడంలేదని మోదీ ప్రభుత్వం అఫిడవిట్ ఇచ్చిందని, బీజేపీ పార్టీ ఫ్యూడలిస్టిక్ పార్టీ అని పొన్నం ధ్వజమెత్తారు.

# చెల్కలపల్లి గ్రామ ప్రజలకు హరీష్ రావు క్షమపణ చెప్పాలి

- ఊర్లను ముంచి లేఖల పేరుతో హరీష్ రావు డ్రామాలు
- 2016లోనే చెల్కలపల్లికి ప్యాకేజి ఇస్తున్నట్టు నోటిఫికేషన్
- 10 ఏండ్లు మంత్రి గా ఉండి ఎం చేసావ్?
- మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



తొలిఅడుగు, చిన్నకోడూరు, ఫిబ్రవరి 07 : గత ప్రభుత్వం లో 10 ఏండ్లు మంత్రి గా ఉండి చెల్కలపల్లి గ్రామం తో పాటు నియోజకవర్గం లో పలు గ్రామాలను నట్టేట ముంచి ప్రజల ఉసురుపోసుకున్నది నువ్వు కాదా అని సిద్దిపేట ఎమ్మెల్య హరీష్ రావ్ పైకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ మండిపడ్డారు ఈ సందర్బంగా చిన్నకోడూరు మండల పరిధిలోని అన్నపూర్ణ ప్రాజెక్టు లో ముంపునకు గురవుతున్న చెల్కలపల్లి గ్రామన్ని కాంగ్రెస్ నాయకుల తో కలిసి సందర్శించినా మీసం మహేందర్ మాట్లాడుతూ గత %ఎతీం% ప్రభుత్వ హయాంలో నియోజకవర్గంలో కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మిస్తున్న అన్నపూర్ణ ప్రాజెక్ట్ నిర్మాణం లో ముంపునకు గురైన చెల్కలపల్లి, కాసారంపల్లి ఎల్లయ్య పల్లి గ్రామాలకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా ఒకే ప్రాజెక్టు కు రెండు రకాల నష్టపరిహారలు పక్క నియోజకవర్గ పరిధిలో అంతగిరి గ్రామానికి ఒకరకంగా పరిహారం అందించి నియోజకవర్గ ప్రజలను మోసం చేసిన ఘనత హరీష్ రావ్ కె దక్కుతుందన్నారు అంతేకాకుండా గత %ఎతీం% ప్రభుత్వం లో హరీష్ రావ్ ఎన్నికల సమయంలో చెల్కలపల్లి గ్రామన్ని ఏకగ్రీవం పేరుతో ఓట్లు దండుకొని మంత్రి గా ఉండి అధికారుల ఆదేశాలతో2016 లోనే చెల్కల పల్లి గ్రామన్ని ముంపు గ్రామంగా ప్రకటించి గ్రామన్ని మొత్తం ప్యాకేజి ఇస్తున్నట్టు నోటిఫికేషన్ రిలీజ్ చేసి నష్టపరిహారం ఇవ్వకుండా మోసం చేస్తే గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో %ఎతీం% నాయకులను హరీష్ రావ్ ప్రచార రథన్ని గ్రామంలోనికి రాకుండా గ్రామస్తులు అడ్డుకొని తరీమేసిన సంగతి మర్చిపోయావా అని ఏద్దేవా చేశారు ఇప్పుడు అధికారం కోల్పోయాక ఈ గ్రామ ప్రజలపై ముసలి కన్నీరు కారుస్తూ ఇప్పుడు ఉత్తరాల పేరు తో డ్రామాలు ఆడటం సిగ్గుచేటన్నారు గత ప్రభుత్వం లో ఊరిలో అన్నపూర్ణ ప్రాజెక్ట్ లో మెగా ఇంజనీరింగ్ కంపెనీ ప్రాజెక్ట్ పనులు చేస్తుంటే బండారళ్లకు ఇష్ట అనుసారంగా పేలుడు పదర్తలు పెడితే దాని శబ్దం వల్ల ఇండ్లకు బిటలు పారుతున్నాయి అని పనులు అడ్డుకొని ధర్నాలు చేస్తే %ఎతీం% నాయకులు పోలీసులను పెట్టి రణ కు తరలించారు తప్ప పరిష్కారం చూపలేదాన్నారు హరీష్ రావ్ చేసిన పాపం వల్ల ఇప్పుడు గ్రామస్తులు 17 రోజులు గా ధర్నా చేస్తుంటే జిల్లా మంత్రులు,ప్రభుత్వం దృష్టికి కాంగ్రెస్ నాయకులం తీసుకువెళితే వారికి జరిగిన అన్యాయాన్ని తెలుసుకోవాలని డిప్యూటీ కలెక్టర్ గారిని పంపిచరన్నారు అది తెలిసిన హరీష్ రావ్ ప్రభుత్వనికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అనే దురుద్దేశ్యం తో ప్రతిపక్షం లో ఉండి గతం లో చేసిన మోసలకు వారి వద్దకు వెళ్ళి పరామర్శిస్తే ఎక్కడ తరీమేస్తారో అని తెలిసి ఇంట్లో కూర్చొని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేకలు రాస్తున్నట్టు హరీష్ రావ్ డ్రామాలు ఆడుతున్నడని మండిపడ్డారు వెంటనే ఈ సమస్యను మరొకసారి ఈ జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండా సురేఖ గారికి, ఉమ్మడి జిల్లా పెద్దలు మంత్రి దమోదర్ రాజానర్సింహా గారికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గార్ల దృష్టికి తీసుకువెళ్ళి గ్రామాల ప్రజలకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపఅధ్యక్షులు సందబోయిన పర్శరాం యాదవ్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ చిన్నకోడూరు మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్,యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, %ంఎ% సెల్ నాయకులు నముండ్ల వినోద్ సీనియర్ నాయకులు పుచ్చాకాయల వెంకటరెడ్డి, మండల తిరుపతిరెడ్డి, చెల్కలపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ఎగుర్ల రాములు, అంజవ్వ, చిన్న రాములు తదితరులు పాల్గొన్నారు.

# అమాయక ప్రజల అవసరాలను సొమ్ము చేసుకుంటున్న మహిళా

- అధిక వడ్డీలతో దౌర్జన్యం :

తొలి అడుగు, దమ్మపేట, ఫిబ్రవరి 07 : కూలి పనులు చేసుకుంటున్న ప్రజల అవసరాలకు డబ్బులు ఇస్తూ వాళ్ళని అధిక వడ్డీ పేరుతో ఇబంది పెడుతూ సమయానికి డబ్బులు ఎకకపోతే నేను మహిళా మండల నాయకురాలిని అంటూ ఇంటి మీదకి రౌడీ ఇజం చేస్తూన్న నాయకురానిలిపై గ్రామ ప్రజలు కోపం గా ఉంన్నారు పది రూపాయల నుండి ఇరవై రూపాయలు వడ్డీ వాసులు చేస్తూ గ్రామం లో నన్ను ఎవరు ఏం చెయ్యలేరు అంటూ తిరుగుతున్న పట్టించుకోని పోలీసులు, చాలా మంది పేద వాళ్ళు ఎవరైనా అధికారులు స్పందించి న్యాయం చెయ్యాలని ఎదురు చూస్తుంన్నారు ఆ మహిళా మీద గ్రామం లో పలు కేసు లు ఉన్న పాటించుకొని అధికారులు మహిళా మండలి నాయకురాలిని అంటూ చెలామణి అవుతున్న మహిళా, బాధితులు న్యాయం చెయ్యాలంటూ రోధించారు.

# ధర్మారం తహసీల్దార్ గా వకీల్



తొలిఅడుగు, ధర్మారం, ఫిబ్రవరి 07 : ధర్మారం మండల తహసిల్దారుగా ఎండి వకీల్ శుక్రవారం నాడు బాధ్యతలు చేపట్టారు. గత రెండు రోజుల క్రితం జరిగిన బదిలీల్లో ఇక్కడ పనిచేస్తున్న మహమ్మద్ ఆరిఫోద్దీన్ పెద్దపల్లి కలెక్టరేట్ కు బదిలీ కాగ కాల్వ శ్రీరాంపూర్ లో పనిచేస్తున్న వకిల్ ను ధర్మారం తాహసిల్దార్ గా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీచేసిన విషయం విధితమే ఈ మేరకు శుక్రవారం నాడు ఎండీ వకీల్ గారు బాధ్యతలు చేపట్టగా డిప్యూటీ తాహసిల్దార్ ఉదయ్ కుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీమతి శ్రీ వరలక్ష్మి, ఆర్ ఐ 2 నవీన్ రావ్, సీనియర్ అసిస్టెంట్ స్వరూప తో పాటు సిబ్బంది పుష్పగుచ్చమిచ్చి ఘన స్వాగతం పలికారు.

# ప్రతి గ్రామం లో మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు


- తగ్గేదేలే అంటున్న మెచ్చా.

తొలి అడుగు, దమ్మపేట, ఫిబ్రవరి 07 : అశ్వారావుపేట(నియోజకవర్గం), దమ్మపేట మండలంలో పలు కార్యక్రమాల్లో అశ్వారావుపేట నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మాజీ మెచ్చా నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు.ముందుగా గుత్తావారిగూడెం(గ్రామం)లో మల్లాది దుర్గయ్య గారి మనవడు వంశీ(మల్లాది వెంకటేశ్వరరావు గారి కుమారుడు) వివాహ వేడుకలో పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పట్వారీగూడెం(గ్రామం)లో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి సహిత కాశీవిశ్వేశ్వర స్వామి వారు మరియు వేదమాత శ్రీ గాయత్రి అమ్మవారు సృష్టికర్త విరాట్ విశ్వకర్మ భగవానుడు,నవగ్రహ సుబ్రహ్మణ్య, దుర్గాదేవి,ధ్వజస్థంబ ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొనీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే మెచ్చా సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట నియోజకవర్గ నాయకులు దారా



యుగంధర్,అంకథ ఉమ మహేశ్వరరావు,మాజీ సర్పంచ్ రూప్ సింగ్,చక్రధర్ రావు,చంద్రశేఖర్ రావు, రెడ్డిమళ్ళ నాగయ్య,యట్ల వెంకమ్మ,నాగేంద్ర, తట్టుకోళ్ల సత్తి బాబు,గంగరాజు,తదితరులు ఉన్నారు.

# ఐటీ దిగ్గజం కీలక నిర్ణయం.. ఉద్యోగులకు బంపర్ ఆఫర్..




తొలిఅడుగు,: ఎంతో మంది ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తుంటారు. కానీ కొన్ని కంపెనీలు తీసుకునే నిర్ణయాలు ఉద్యోగులకు వరంగా మారుతుంది. ఐటీ కంపెనీ అంటేనే ఎన్నో టెన్షన్స్, ఒత్తిడి లాంటివి ఉంటాయి. కొన్ని కంపెనీలు మంచి పనితీరు కనబర్చే ఉద్యోగులకు బంపర్ ఆఫర్‌లు. ఓ ఐటీ కంపెనీ ఉద్యోగులకు కోట్లాది రూపాయలు బోనస్‌లు ప్రకటించి అందరిని ఆశ్చర్యపర్చింది.. కోవై.కో అనే ఐటీ కంపెనీ యాజమాన్యం మూడేళ్లుగా పనిచేస్తున్న 140 మంది ఉద్యోగులను బోనస్‌గా మొత్తం రూ.14.5 కోట్లు ప్రకటించి అందరిని ఆశ్చర్యపరిచింది. ఆ కంపెనీ ప్రధాన కార్యాలయం అవినాశి రోడ్‌లో నవ ఇండియాలో, ఇంగ్లాండ్, చెన్నైలలో బ్రాంచ్ ఆఫీసులను కలిగి ఉంది. ఇందులో దాదాపు 260 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. 'కలిసి మనం అభివృద్ధి చెందుతాం' పథకం కింద డిసెంబర్ 31, 2022 కి ముందు కంపెనీలో చేరిన ఉద్యోగులందరికీ మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసిన తర్వాత వారి మొత్తం వార్షిక జీతంలో 50% బోనస్ లభిస్తుందని ప్రకటించారు. దీని ప్రకారం, మొదటి దశలో 80 మందికి పైగా ఉద్యోగులు తమ జనవరి జీతంతో పాటు బోనస్‌ను అందుకున్నారు. "కంపెనీ వృద్ధికి, లాభదాయకతకు దోహదపడే ఉద్యోగులకు బహుమతులు ఇవ్వడంలో తాను దృఢంగా నమ్ముతానని కంపెనీ జజూా, వ్యవస్థాపకుడు శరవణకుమార్ అన్నారు. కంపెనీ సంపదను ఉద్యోగులతో పంచుకునే మార్గాలను కనుగొనడం చిరకాల కల అని ఆయన వ్యాఖ్యానించారు. ఉద్యోగులకు రివార్డ్ చేసే మార్గాలను పరిశీలిస్తున్నప్పుడు, తాము మొదట వాటా యాజమాన్య ప్రణాళికలు లేదా వాటా జారీ అవకాశాలను పరిగణించాము.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా అవసరం

- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద
- టీఎస్ జేయు ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత ప్రమాద బీమా పత్రాలు అందజేత



తొలి అడుగు, జనగామ, ఫిబ్రవరి 07 : టీ.ఎస్.జే.యు రాష్ట్ర అధ్యక్షుడు నారగోని పురుషోత్తం గౌడ్ ఆధ్వర్యంలో వరంగల్ టీఎస్ జేయు యూనియన్ సభ్యులందరికీ ఐదు లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని అందజేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో దీనికి సంబంధించిన బీమా పత్రాలను జిల్లా కలెక్టర్ సత్య శారదా చేతుల మీదుగా సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతుంటారు. ఆ సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. టీఎస్ జెయు ఆధ్వర్యంలో జర్నలిస్టులందరికీ ప్రమాద బీమా కల్పించడం నిజంగా అభినందించదగ్గ విషయం అని అన్నారు. కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ నారగోని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, సహాయ కార్యదర్శి రావుల నరేష్, జిల్లా అధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు లింగబత్తిని కృష్ణ, కందికొండ గంగరాజు, ఈద శ్రీనాథ్, బత్తుల సత్యం, వల్లెపు భాగ్యరాజ్ సభ్యులు కౌడగాని మోహన్ రావు, నీరుటి శ్రీహరి, అడుప అశోక్, మంతెన సురేష్, అవినాష్, బొక్క రాజు తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జి నిర్మాణం అయ్యే వరకు ఆందోళన

**– 15వ రోజుకు చేరిన దీక్షలు**



తొలి అడుగు, జనగామ, ఫిబ్రవరి 07 : జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్హెచ్ బైపాస్ రోడ్డు మీద అండర్పాస్ బ్రిడ్జిని తప్పనిసరి వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరాహ దీక్షలు సోమవారం 15వ రోజు కులవివక్షత జనగామ డప్పు కలగల సంఘం జిల్లా నాయకులు జేరిపోతుల యాక స్వామి దండ వేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ... ఇక్కడ ఉండే ప్రజలు దళితులు మైనార్టీలు మహిళలు రోజువారిగా పని చేసుకుంటూ జీవనం కొనసాగే వారు కాబట్టి వారు పనికి వెళ్తూ వస్తూ ఉన్న సమయంలో అనేకమైన ప్రమాదాలకు గురికాకుండా ఉండడం కోసం అండర్పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని వారు అన్నారని లేకపోతే వీరు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు కేవీపీఎస్ గా జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. పోరాట సంఘం నుండి పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతామని వారు అన్నారు. వెంటనే ప్రభుత్వం, కలెక్టర్ స్పందించి అండర్పాస్ బ్రిడ్జి నిర్మాణం కొరకు సాంక్షన్ చేయించాలని వారు అన్నారు. ప్రజల పక్షన నిలబడి అండర్ పాస్ బ్రిడ్జిని సాంక్షన్ చేయించాలని అన్నారు. ప్రజా సమస్యలు అండర్పాస్ బ్రిడ్జిని నిర్మించాలని వారు అన్నారు . అండర్పాస్ బ్రిడ్జి నిర్మించకపోతే కాలనీ ప్రజలకు గ్రామాల ప్రజలకు తీవ్రమైన నష్టం జరిగేటటువంటి ప్రమాదం ఉందన్నారు. ఈ విషయం ఇప్పటికే ఉన్నత అధికారుల దృష్టికి రాజకీయ పార్టీల దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు. బ్రిడ్జి నిర్మాణం కోసం అన్ని పార్టీలను కలుపుకొని ఇక్కడ పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహిస్తామన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రజల విజ్ఞప్తి గుర్తించుకొని ప్రజల బాధలను జిల్లా కలెక్టర్ స్పందించి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నిర్మాణం చేయాలన్నారు. ఏదైనా అభివృద్ధి జరిగిందని ప్రజలకు ఉపయోగకరంగా ఉండాలని తప్ప ప్రజలకు నష్టం చేసే విధంగా ఉండేది అభివృద్ధి కాదు అని అన్నారు. ఈ రిలే నిరాహార దీక్షతో ప్రభుత్వాలు స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు రూపకల్పన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బూడిది ప్రశాంత్

దీక్షలు కూర్చున్నవారు


చింతల బాబు, మేడ నరసింహులు, ఉప్పరి వేణు, నరసయ్య, రమేష్, కంతి ఆంజనేయులు, మఘ్రామ్ సతీషు వనజా తదితరులు పాల్గొన్నారు.

## బ్రైట్‌కామ్ గ్రూప్‌నకు సెబీ షాక్

తొలిఅడుగు, : వాటాదారులను నిండా ముంచిన హైదరాబాద్ కంపెనీ బ్రైట్‌కామ్ గ్రూప్ లిమిటెడ్ (బీజీఎల్)కు మార్కెట్ నియంత్రణ మండలి సెబీ పెద్ద షాకిచ్చింది. ఈ కంపెనీపైన, కంపెనీ ప్రమోటర్లు, ఇతరులపై రూ.34 కోట్ల భారీ జరిమానా విధించింది. ఇందులో కంపెనీ ప్రధాన ప్రమోటర్లు ఎం సురేశ్ కుమార్ రెడ్డి, కంచర్ల విజయ్ చెరో రూ.15 కోట్ల చొప్పున జరిమానా చెల్లించాలని ఆదేశించింది. దీనికి తోడు వీరిద్దరు ఐదేళ్ల పాటు సెక్యూరిటీస్ మార్కెట్లో పాల్గొనకుండా వేటు వేసింది. అంతేకాకుండా వీరిద్దరూ ఏ కంపెనీలోగానీ, సెబీ వద్ద నమోదైన సంస్థల్లోగానీ ఐదేళ్ల పాటు కీలక మేనేజ్‌మెంట్ పదవులు చేపట్టకూడదని స్పష్టం చేసింది. దీనికి తోడు కంపెనీ ఇతర డైరెక్టర్లు వై శ్రీనివాస రావుపై రూ.2 కోట్లు, ఎర్రదొడ్డి రమేష్ రెడ్డి, బీజీఎల్‌పై చెరో రూ.కోటి చొప్పున జరిమానా విధించింది. తప్పుడు రికార్డుల ద్వారా లేని టర్నోవర్, లాభాలు ఉన్నట్టు చూపి వీరు కంపెనీ షేర్ల విలువను భారీగా పెంచి, తమ వాటా షేర్లు అమ్ముకుని మదుపరులను నిండా ముంచినట్లు తేలడంతో సెబీ ఈ చర్య తీసుకుంది.

# నష్టపోతున్న పత్తి, మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- **పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి**
- **ప్రతీ కొనుగోలులో వ్యాపారుల అక్రమాలను అరికట్టాలి**
- **ప్రతీ క్వింటాకు 10000 వేలు, మిర్చికి 25000 వేలు కనీస మద్దతు ధరలు అమలు చేసి రైతులను ఆదుకోవాలి.**
- **ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు డిమాండ్.**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, ఫిబ్రవరి 07 : శుక్రవారం జంగారెడ్డిగూడెంలో ప్రజాసంఘాల కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు రాంబాబు అధ్యక్షత వహించారు.

అన్ని రకాల ఒడిదుడుకలు ఎదుర్కొని పత్తి మిర్చి పండించిన పత్తి మిర్చి రైతులకు కనీస ధరలు రాక నష్టపోతున్నారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు, ప్రతి కొనుగోలుకు సిపిఐ కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. క్వింటాల్ పత్తికి పదివేల రూపాయలు, క్వింటాల్ మిర్చికి 25 వేల కనీసం ధరలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ మాట్లాడుతూ పత్తి మిర్చి వ్యాపారుల ధరలు తగ్గించి రైతులకు తీవ్రమైన నష్టం కలిగిస్తున్నారని, గత సంవత్సరం క్వింటాలు 12000 పలికిన పత్తి ధర, ఈ సంవత్సరం పత్తి దిగుబడెను తగ్గిపోవడమే కాకుండా ధర కూడా 5600 నుండి 6300లకే కొనుగోలు చేస్తున్నారని, ఒకవైపు పత్తి విత్తనాలు ఎరువులు ఏం సంహారక మందులు ధరల, వ్యవసాయ ఉపక్రరణాల ధరలు వ్యవసాయ కూలీలకు ధరలు అన్ని పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు అధిక వర్షాలు, చీడపేడలు తెగుళ్లు, అన్నింటినీ తట్టుకొని పంటలు పండించి, మార్కెట్కు పంటలు తెస్తే గిట్టు గిట్టుబాటు ధర లభించకపోవడంతో రైతు లు దిక్కు శాస్త్ర స్థితిలో ఉన్నారని, చెప్పారు. రైతుకు అండగా నిలవాల్సిన ప్రభుత్వాలు, పట్టించుకోకపోవడంలే పట్టించుకోవడం లేదన్నారు, కేంద్ర ప్రభుత్వం 2024 కరీఫ్ సీజన్లో క్వింటాల్ పత్తికి 7521 రూపాయలు మద్దతు ధరగా ప్రకటించిందని, కేంద్ర ప్రకటించిన మద్దతు ధర కూడా అమలు చేయని వ్యాపారాలకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన పత్తి కొనుగోలు చేయకుండా, విమర్శించారు. ఈ నిర్లక్ష్య వైఖరి విడనాడి సిపిఐ తక్షణమే పత్తి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని, పెంటాల పత్తి గణేష్ మద్దతు ధర పదివేలు, పత్తిని కొనుగోలు చేయాలని, పత్తి రైతులు నాదు కావాలని డిమాండ్ చేశారు. 2023లో క్వింటాలు మిర్చి 23,000 నుండి 26 వేల ధర వస్తే ప్రస్తుతం 9 నుండి 12 వేల వరకు పడిపోయింది అన్నారు. నల్ల తామర, జెమినీ వైరస్ వంటి తెగుళ్లతో, దిగుబడి తగ్గిపోయిందని మిర్చి రైతులు నష్టపోతున్నారని చెప్పారు. మిర్చి క్వింటాలకు 25000 కనీస ధరలు అమలు చర్యల చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే మిర్చి ఎగుమతులను అనుమతులు సంపాదించాలని కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య, జంగారెడ్డిగూడెం మండల అధ్యక్షుడు బుడికి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య ప్రజలకు ఆర్బీఐ గుడ్‌న్యూస్

తొలి అడుగు, : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ వడ్డీ రేట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది దేశంలోని కోట్లాది మంది గృహ రుణ కొనుగోలుదారులకు పెద్ద ఉపశమనం కలిగించింది. ఆర్‌బిఐ ఎంపిసి రెపో రేటును 0.25 శాతం తగ్గింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్రవ్య విధాన కమిటీ వడ్డీ రేట్లను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది దేశంలోని కోట్లాది మంది గృహ రుణ కొనుగోలుదారులకు పెద్ద ఉపశమనం కలిగించింది. ఆర్‌బిఐ ఎంపిసి రెపో రేటును 0.25 శాతం తగ్గింది. ఆ తర్వాత రెపో రేట్లు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి తగ్గిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తెలిపారు. దాదాపు 56 నెలల తర్వాత, అంటే మే 2020 తర్వాత =దీ× రెపో రేటును తగ్గించింది. దాదాపు రెండు సంవత్సరాల తరువాత రెపో రేట్లలో ఎటువంటి మార్పు లేదు. ఫిబ్రవరి 2023 నుండి వడ్డీ రేట్లలో ఎటువంటి మార్పు లేదు. ఇది ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా మొదటి ఆర్‌బిఐ ద్రవ్య విధాన సమావేశం. దీనిలో ఆయన తొలిసారిగా సామాన్య ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగించారు. 56 నెలల తర్వాత ఆర్‌బిఐ ఎంపిసి రెపో రేటును తగ్గించింది. ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకారం.. రెపో రేటును 0.25 శాతం తగ్గించారు. ఆ తర్వాత రెపో రేటు 6.25 శాతానికి తగ్గింది. రెపో రేట్ల తగ్గింపు కారణంగా, సామాన్య ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుంది. దేశ ప్రజల రుణ జువీ×, ముఖ్యంగా గృహ రుణ జువీ× తగ్గుతుంది. ఈ వారంలో సామాన్యులకు ఇది రెండవ తీపి కబురు అవుతుంది. కొన్ని రోజుల క్రితం దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వార్షిక ఆదాయం రూ. 12 లక్షలకు పన్ను మినహాయింపు ఇచ్చారు. ఇప్పుడు దేశంలోని గృహ రుణ కొనుగోలుదారులకు పెద్ద ఉపశమనం కలిగిస్తూ, రుణ జువీ× తగ్గించింది. రాబోయే సమావేశాలలో రుణ ఈఎంఐ తగ్గింపు ధోరణి కొనసాగవచ్చు. రుణ ఈఎంఐ తగ్గించాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. గత కొన్ని సమావేశాలలో వీూజలోని 6 మంది సభ్యులలో ఒకరు లేదా ఇద్దరు కూడా రెపో రేట్ల తగ్గింపును సమర్థించారు. కానీ మెజారిటీ సభ్యులు రెపో రేటును మార్చకుండా ఉంచడానికి అనుకూలంగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి కూడా నిరంతరం ఒత్తిడి పెరుగుతూనే ఉంది. ఆర్‌బిఐ గవర్నర్ పదవీ విరమణ తర్వాత సంజయ్ మల్హోత్రా ఆర్‌బిఐ గవర్నర్ పదవిని చేపట్టినప్పుడు రెపో రేటులో కోత ఉండవచ్చని చాలా మంది భావించారు. గత రెండు సంవత్సరాలుగా వడ్డీ రేట్లు స్తంభింపజేశారు. అందులో ఎటువంటి మార్పు కనిపించలేదు. ఫిబ్రవరి 2023లో రెపో రేటు 0.25 శాతం పెరిగింది. అప్పటి నుండి ఎటువంటి మార్పు లేదు. అంతకు ముందు మే 2022 నుండి వడ్డీ రేట్లు పెరగడం ప్రారంభించాయి.

# సంపాదకీయం

ఆదర్శమూర్తి బాబా ఆమ్టే

నిస్వార్థ సేవకు నిలువెత్తు సంతకం బాబా ఆమ్టే. భరతమాత ముద్దు బిడ్డ, చురుకైన సామాజిక కార్యకర్త, క్రియాశీల సంఘ సేవకులు, సంఘ సంస్కర్త, పర్యావరణ హితవరి, బడుగుల గిరిజనుల అభ్యున్నతి కాంక్షించిన ఆదర్శమూర్తి, పేదల పక్షపాతి, కుష్టురోగుల రోగుల పాలిట నరుడి రూపంలో ఉన్న నారాయణుడు అయిన బాబా ఆమ్టే తన 93 ఏండ్ల జీవితాన్ని ప్రజాసేవకు మాత్రమే అంకితం చేశారు. మహారాష్ట్ర హింగన్‌ఘాట్‌లో 26 డిసెంబర్ 1914న సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన మురళీధర్ దేవిదాస్ చిన్నపాటి నుండే అసమానతల భారత సమాజాన్ని అర్థం చేసుకున్నారు. బి. ఎ.తో పాడు ఎల్ఎల్‌బి పూర్తి చేసిన మురళీధరుడు వార్దాలో కొంతకాలం న్యాయవాదిగా నాటి స్వాతంత్ర్య యోధుల పక్షాన నిలిచి కోర్టుల్లో వారికి న్యాయం అందే విధంగా తన అమూల్య సేవలు అందించారు. స్వాతంత్ర్య సమరంలో నేరుగా పాల్గొంటూనే గాంధీ సేవాగ్రామ్ ఆశ్రమంలో తన సేవలకు అందిస్తూ గాంధీ గారి అభిమానిగా, శిష్యులుగా మారిపోయి గాంధీయిజమ్‌ను ఒంటపట్టించుకున్నారు. ఖాళీ బట్టలను వాడుతూ, నూలు వడకడం నేర్చుకున్నారు. ఒక రోజు తులసీరామ్ అనే కుష్టువ్యాధిగ్రస్తుడిని చూసి చలించిన ఆమ్టే, వారి పట్ల పౌరసమాజం చూపుతున్న చిన్నచూపు, అంటకుండా దూరంగా ఉంచడంతో పాటు సామాజిక నిరాదరణను చూసి నిరసించారు. కుష్టురోగుల పట్ల ఆదరణ, ఆత్మ విశ్వాసాలను నింపడానికి ముందురావడానికి పౌర సమాజాన్ని జాగృత పరచాల్సిన అవసరాన్ని గుర్తించి ఆ దిశగా పటిష్ట అడుగులు వేశారు. ఈ దిశలో ఆమ్టే ఒక నిర్ణయం తీసుకొని కుష్టురోగులతో కలిసి ఆశ్రమంలో జీవిస్తూనే వారి శ్రేయస్సు చూడడం, వైద్య సదుపాయాల కల్పన, వారిలో వృత్తి నైపుణ్యాలు పెంచడం, నయం అయిన వారికి పునరావాస కల్పన, కుష్టురోగుల పట్ల సమాజ స్పందన మార్చడానికి కృషి చేశారు. మురళీధర్ సేవలను గుర్తించిన పౌర సమాజం వారిని ప్రేమతో "బాబా ఆమ్టే"గా పిలవడం ప్రారంభించారు. ఆమ్టేతో పాటు వారి సతీమణి సాధన ఆమ్టే కూడా అదే బాటలో నడుస్తూ భర్తకు తగిన భార్యగా పేరు తెచ్చుకున్నారు. ఇదే క్రమంలో మూడు ఆశ్రమాలను నడుపుతూ, వారి కోసం 1949లో ఆసుపత్రిని ఏర్పాటు చేసి కుష్టురోగుల పాలిట దేవుడిగా నిలిచారు. 1973లో గర్చిరోలి జిల్లాలో గోండు గిరిజనుల దీనస్థితులను చూసి "లోక్ బిరాదారి ప్రకల్ప్"ను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేశారు. 1990లో 'సర్దార్ సరోవర్ డ్యామ్' నిర్మాణంతో పర్యావరణం విచ్ఛిన్నం అవుతుందని మేధా పాట్కర్ ప్రారంభించిన "నర్మదలా బచావో ఆందోళన్"లో పాల్గొని తన పర్యవరణ ప్రేమను రుజువు చేసుకున్నారు. క్విట్ ఇండియా ఉద్యమం, వన్యప్రాణి పరిరక్షణ, పర్యావరణ సమతుల్యత, జాతీయ సమైక్యత, గిరిజనాభివృద్ధి లాంటి రంగాల్లో విశేష కృషి చేశారు. బాబా ఆమ్టే చేసిన సంఘ సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పద్మశ్రీ (1971), మెగసెసె అవార్డు(1985), పద్మ భూషన్(1986), రాష్ట్రీయ భూషన్(1978), జమ్నాలాల్ బజాజ్ అవార్డు(1979), ఇందిరాగాంధీ స్మారక అవార్డు(1985), ఐరాస మానవ హక్కుల గాంధీ పీస్ ప్రైజ్(1999), మహారాష్ట్ర భూషన్ అవార్డు(2004) లయతో పాటు మరో 30కి పైగా ప్రతిష్టాత్మక అవార్డులు పొందారు. యూనివర్సిటీల చేత మూడు డి లిట్ టైటిల్స్, పలు గౌరవ డాక్టరేట్లు స్వీకరించారు మన బాబా ఆమ్టే. దేశికోత్తమ్, అభయసాధక్, కృషి రత్న లాంటి పలు బిరుదులు కూడా పొందడం విశేషం. బాబా ఆమ్టే దంపతుల నుండి ప్రేరణ పొందిన వారి ఇరువురు సుపుత్రులు (వికాశ్, ప్రకాశ్ ఆమ్టేలు), ఇద్దరు కోడల్లు (మందాకిని, భారతి) కూడా వైద్యులుగా కుష్టు రోగులకు ప్రత్యేక ఆశ్రమాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, ఉన్నత విద్యా సంస్థలు ఉచితంగా పేదల కోసం నడిపిస్తున్నారు. తన 93వ ఏట తను స్థాపించగా ఆశ్రమంలోనే 09 ఫిబ్రవరి 2008న తుది శ్వాస విడిచిన బాబా ఆమ్టే నిస్వార్థ జీవితం నేటి పౌర సమాజానికి, ముఖ్యంగా యువభారతానికి ప్రేరణగా నిలవాలని కోరుకుందాం, వారు చూపిన సంఘ సేవ బాటలో నడుస్తూ మన జన్మలను పుణీతం చేసుకుందాం

# ఎయిర్‌టెల్‌కు 'టారిఫ్'ల ఫలాలు




తొలిఅడుగు,: ప్రయివేటు టెల్కోలు గతేడాది జులైలో భారీగా పెంచిన టారిఫ్ ఛార్జీలు వాటి ఖజానాను కళకళలాడేలా చేస్తున్నాయి. భారతీ ఎయిర్‌టెల్ 21 శాతం వరకు పెంచిన టారిఫ్‌లతో కంపెనీ లాభాలు బహుళ రెట్లు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో సంస్థ నికర లాభాలు ఐదు రెట్లు పెరిగి రూ.16,134.6 కోట్లకు ఎగిశాయి. 2023-24 ఇదే క్యూ3లో రూ.2,876.4 కోట్ల లాభాలు నమోదు చేసింది. దేశంలోనే రెండో అతిపెద్ద ప్రయివేటు టెల్కోగా ఉన్న ఎయిర్‌టెల్ క్రితం క్యూ3లో 19 శాతం వృద్ధితో రూ.45,129.3 కోట్ల రెవెన్యూ ఆర్జించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.37,899 కోట్ల రెవెన్యూ నమోదు చేసింది. టారిఫ్‌ల పెంపునతో సగటు వినియోగదారుడి నుంచి రాబడి (ఎఆర్‌పియు) 17.78 శాతం వృద్ధితో రూ.245కి పెరిగింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలంలో రూ.208 ఎఆర్‌పియు నమోదయ్యింది. గురువారం బిఎస్ఇలో భారతీ ఎయిర్‌టెల్ షేర్ 2.47 శాతం తగ్గి రూ.1,619.55 వద్ద ముగిసింది.

# జొమాటో యాప్ పేరు మారనుందా..? కంపెనీ తీసుకున్న నిర్ణయం ఏంటి?




తొలిఅడుగు, : జొమాటో ప్రాథమికంగా ఒక ఫుడ్ టెక్ కంపెనీ. అప్పటి నుండి దాని పరిధి విస్తరిస్తూనే ఉంది. అది బ్లింకిట్ అనే క్విక్ కామర్స్ కంపెనీని కొనుగోలు చేసింది. లాజిస్టిక్స్ వ్యాపారం ఉంది. ఈ సందర్భంలో కార్పొరేట్ కంపెనీకి ప్రత్యేక గుర్తింపు అవసరం ఏర్పడింది. జోమాటో.. ఇది అందరి తెలిసిందే. ఏదైనా ఫుడ్ ఆర్డర్ చేయాలన్నా జోమాటోను ఎక్కువగా వినియోగిస్తుంటారు. జోమాటో సేవలు రోజురోజుకు విస్తరిస్తోంది. జోమాటో ఫుడ్ ఆర్డర్లనే కాకుండా ఇటీవల నుంచి ఇతర కిరాణ సరుకులను కూడా డెలివరీ చేస్తోంది. పది నిమిషాల్లోనే డెలివరీ అంటూ తన సేవలను మరింతగా విస్తరించుకుంటోంది జోమాటో. ఇప్పుడు ఈ కంపెనీ పేరు మారింది. జొమాటో లిమిటెడ్‌గా ఉన్న కంపెనీ పేరును ఎటర్నల్ లిమిటెడ్‌గా మార్చారు. పేరు మార్పుకు జొమాటో బోర్డు డైరెక్టర్లు ఆమోదం తెలిపారని కంపెనీ గురువారం దాఖలు చేసిన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. జొమాటో కార్పొరేట్ పేరు మారింది. అయితే, కంపెనీ పేరు మారితే జోమాటో పేరును కూడా మారుస్తారా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. దీనిపై కంపెనీ క్లారిటీ ఇచ్చింది. కంపెనీ లిమిటెడ్ పేరు మారినప్పటికీ ఫుడ్ యాప్‌లో జోమాటో పేరు అలాగే ఉంటుందని తెలిపింది. అంటే జొమాటో యాప్ పేరులో ఎటువంటి మార్పు ఉండదన్నట్లు. జొమాటో ప్రాథమికంగా ఒక ఫుడ్ టెక్ కంపెనీ. అప్పటి నుండి దాని పరిధి విస్తరిస్తూనే ఉంది. అది బ్లింకిట్ అనే క్విక్ కామర్స్ కంపెనీని కొనుగోలు చేసింది. లాజిస్టిక్స్ వ్యాపారం ఉంది. ఈ సందర్భంలో కార్పొరేట్ కంపెనీకి ప్రత్యేక గుర్తింపు అవసరం ఏర్పడింది. అందువలన పేరు ఎటర్నల్ గా మార్చబడింది. బ్లింకిట్‌ను కొనుగోలు చేసినప్పుడు జొమాటో అంతర్గతంగా 'ఎటర్నల్' గుర్తింపును ఉపయోగిస్తోంది. కంపెనీకి, దాని బ్రాండ్‌కు మధ్య ఒక ప్రత్యేక గుర్తింపును సృష్టించడానికి ఈ మార్పు జరిగినట్లు తెలుస్తోంది. జొమాటో కాకుండా వేరే వ్యాపారం మా భవిష్యత్తుకు కొత్త మార్గాన్ని సుగమం చేస్తోందని చూసిన రోజే, మేము కంపెనీ పేరును ప్రపంచవ్యాప్తంగా ఎటర్నల్‌గా మారుస్తామని ఇప్పటికే నిర్ణయించుకున్నాము. జొమాటో పేరు మార్పును ఇప్పుడు స్టాక్ ఎక్స్ఛేంజీలలో దాని జాబితాలో చూడవచ్చు. జొమాటోకు బదులుగా మీరు ఎటర్నల్ అనే పేరును చూస్తారు. మీరు మీ భోజనాన్ని బుక్ చేసుకోవడానికి ఉపయోగించ్చే శీఘ్శీ యాప్ పేరు, బ్రాండింగ్ అలాగే ఉంటాయి. ఎటర్నల్ సంస్థ కింద నాలుగు వ్యాపారాలు ఉన్నాయి. అవి జొమాటో, బ్లింకిట్, హైపర్‌ప్యూర్, డిస్ట్రిక్ట్. హైపర్‌ప్యూర్ అనేది రెస్టారెంట్లు, కేఫ్‌లు, హెూటళ్లకు కూరగాయలు, కిరాణా సామాగ్రి మొదలైన వాటిని టోకు ధరలకు సరఫరా చేసే సర్వీస్. డిస్ట్రిక్ట్ బుక్ మై షో వంటి సేవను అందిస్తుంది. ఇది వివిధ కార్యక్రమాలకు టిక్కెట్లను బుక్ చేసుకోవడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది.

# ఎస్‌బిఐకి తగ్గిన మొండి బాకీలు




తొలిఅడుగు, : దేశంలోనే అతిపెద్ద విత్త సంస్థ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) అత్యంత ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబర్ నుంచి డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 84.32 శాతం వృద్ధితో రూ.16,891.44 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.9,164 కోట్ల లాభాలు ఆర్జించింది. అదే సమయంలో రూ.39,816 కోట్లుగా ఉన్న నికర వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ3లో 4.09 శాతం పెరిగి రూ.41,620 కోట్లకు చేరింది. 2024 డిసెంబర్ ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు35 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 2.07 శాతానికి పరిమితమయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు 11 బేసిస్ పాయింట్లు మెరుగుపడి 0.64 శాతం నుంచి 0.53 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన త్రైమాసికంలో మొండి బాకీల కోసం రూ.911 కోట్లు కేటాయించింది. ఇంతక్రితం ఏడాది ఇదే కాలం నాటి రూ.688 కోట్లతో పోల్చితే కేటాయింపులు పెరిగాయి. బ్యాంక్ మొత్తం ఆదాయం 8.69 శాతం వృద్ధితో రూ.1,28,467 కోట్లకు చేరింది. 2023-24 ఇదే త్రైమాసికంలో రూ.1,18,192.68 కోట్ల ఆదాయం ఆర్జించింది. గడిచిన క్యూ3లో రుణాల జారీలో ఎస్‌బిఐ 13.49 శాతం వృద్ధిని సాధించింది. దీంతో స్థూల రుణాల విలువ రూ.40 లక్షల కోట్ల మార్క్‌ను అధిగమించాయి. ఎస్ఎంఇ రుణాల జారీ 18.71 శాతం, వ్యవసాయ రుణాలు 15.31 శాతం, కార్పొరేటల్ రుణాలు 14.86 శాతం, రిటైల్ రుణాల్లో 11.65 శాతం చొప్పున పెరుగుదల నమోదయ్యింది. బ్యాంక్ డిపాజిట్లు 9.81 శాతం పెరిగాయి. అన్‌సెక్యూర్డ్ వ్యక్తిగత రుణాల జారీలో రెండంకెల వృద్ధి చోటు చేసుకుందని ఎస్‌బిఐ ఛైర్మన్ సిఎస్ శెట్టి పేర్కొన్నారు. మ్యూచువల్ ఫండ్ వ్యాపారం పోర్టుపోలియో రూ.10,000 కోట్ల నుంచి రూ.11,000 కోట్లకు మాత్రమే చేరిందన్నారు. ఈ పరిశ్రమలో కొంత ఒత్తిడి నెలకొందన్నారు.

## ఎండు చేపలు తింటున్నారా..



**తొలిఅడుగు, ఆరోగ్యం :**ఎండు చేపలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇవి ఎముకలు, దంతాల బలానికి, రోగనిరోధక శక్తి పెరగడానికి సహాయపడతాయి. కానీ గుండె జబ్బులు, షుగర్, కిడ్నీ, చర్మ సమస్యలు ఉన్నవారు ఎండు చేపలు తినకూడదట. ఎండు చేపల గురించి మీకు తెలియని కొన్ని విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఎండు చేపల గురించి వింటేనే చాలామందికి నోరూరిపోతుంది. ఈ చేపలు ప్రత్యేకమైన రుచితో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఇందులో ఉండే ప్రోటీన్, విటమిన్లు, మినరల్స్ శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే ఎండు చేపలు ఆరోగ్యానికి మంచివే అయినా కొందరు మాత్రం వీటిని తినకూడదట. ఎందుకంటే కొన్ని ఆరోగ్య సమస్యలున్నవారు తింటే అనుకోని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. ఎండు చేపల్లో ఉన్న క్యాల్షియం, ఫాస్ఫరస్ ఎముకలను బలంగా మార్చడంలో సహాయపడతాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి జలుబు, దగ్గు త్వరగా తగ్గుతాయి. ఎండు చేపలు మహిళల్లో మూత్రాశయం, అండాశయం, గర్భాశయ సంబంధిత సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. పాలిచ్చే తల్లులు తింటే పాల ఉత్పత్తి మెరుగుపడుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇందులోని పోషకాలు రక్తప్రసరణను మెరుగుపరిచి శరీరంలోని వివిధ అవయవాలకు తగిన పోషణ అందిస్తాయి. మజ్జిగ, పెరుగు, ఆకుకూరలతో తినకూడదు. ఇవి కలిపి తింటే జీర్ణ సమస్యలు, ఫుడ్ పాయిజన్ వంటి సమస్యలు వచ్చే అవకాశం ఉంది. తలకు నూనె రాసుకున్న రోజు తినకూడదు. ముఖ్యంగా జలుబు, దగ్గు, సైనస్, ఆస్తమా సమస్యలు ఉన్నవారు తలకు నూనె రాసుకుని స్నానం చేసిన రోజున ఎండు చేపలు తినకూడదు. ఎండు చేపలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే శరీరానికి తగిన పరిమితిలోనే తీసుకోవాలి. ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు రావచ్చు. మీకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యుల సలహాతోనే తీసుకోవడం మంచిది.

## ఏ పప్పులో ఎక్కువగా ప్రోటీన్ ఉంటుంది..?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** : పప్పుధాన్యాలు భారతీయ ఆహారంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఎందుకంటే అవి ప్రోటీన్‌తో సమృద్ధిగా ఉండటమే కాకుండా ఫైబర్, విటమిన్లు, ఖనిజాలకు మంచి మూలం కూడా. కానీ అత్యధిక ప్రోటీన్ కలిగిన పప్పుధాన్యాల విషయానికి వస్తే, వీటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరమో తెలియక ప్రజలు... ఆరోగ్యంగా, దృఢంగా ఉండటానికి ప్రోటీన్ అత్యంత ముఖ్యమైన పోషకాలలో ఒకటిగా పరిగణిస్తారు. ముఖ్యంగా శాఖాహారులకు పప్పుధాన్యాలు ప్రోటీన్ అద్భుతమైన మూలం. పప్పుధాన్యాలు భారతీయ ఆహారంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉన్నాయి. ఎందుకంటే అవి ప్రోటీన్‌తో సమృద్ధిగా ఉండటమే కాకుండా ఫైబర్, విటమిన్లు, ఖనిజాలకు మంచి మూలం కూడా. కానీ అత్యధిక ప్రోటీన్ కలిగిన పప్పుధాన్యాల విషయానికి వస్తే, వీటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరమో తెలియక ప్రజలు తరచుగా గందరగోళానికి గురవుతారు. ఇందులో పెసరపప్పు, ఎర్ర పప్పు, శనగ పప్పు. వీటిలో ఎక్కువగా ప్రోటీర్స్ ఉండేది ఏది? పూర్తి వివరాలు తెలుసుకుందాం.

1. పెసర పప్పు– పోషకాలు అధికం: 100 గ్రాముల పెసర పప్పులో దాదాపు 24 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. మూంగ్ పప్పు తేలికైనది. సులభంగా జీర్ణమయ్యేది. అందుకే భారతీయ ఇళ్లలో దీన్ని ఎక్కువగా ఇష్టపడతారు. డైటింగ్ చేస్తున్న వారికి లేదా బరువు తగ్గాలనుకునే వారికి మూంగ్ దాల్ ఒక గొప్ప ఎంపిక. దీనితో పాటు, ఇందులో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని నిర్విషీకరణ చేయడంలో సహాయపడతాయి. 2. మసూర్ దాల్ – ప్రోటీన్, ఐరణ్ ఎక్కువ: 100 గ్రాముల పప్పులో దాదాపు 25 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. ప్రోటీన్‌తో పాటు, పప్పుధాన్యాలలో ఐరన్, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడేవారికి ఇది చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పప్పు గుండె ఆరోగ్యానికి కూడా మంచిదని భావిస్తారు. ఎందుకంటే ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి.

3. శనగ పప్పు – కండరాలను నిర్మించడంలో కీలకం: 100 గ్రాముల పప్పులో దాదాపు 22 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. శనగపప్పు అత్యంత ప్రోటీన్ కలిగిన పప్పుధాన్యాలలో ఒకటిగా పరిగణిస్తారు. కండరాలను పెంచుకోవాలనుకునే లేదా శరీరాన్ని బలంగా మార్చుకోవాలనుకునే వారికి ఇది ఉత్తమమైనది. దీనితో పాటు శనగ పప్పులో ఫైబర్, కాల్షియం, మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటాయి. ఇది ఎముకలను బలపరుస్తుంది. ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. ఇక ప్రోటీన్ పరిమాణం గురించి అయితే 100 గ్రాముల పప్పులో 28–30 గ్రాముల ప్రోటీన్ ఉంటుంది. కానీ మీరు తేలికైన, సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని కోరుకుంటే, పెసర పప్పు మంచి ఎంపిక. అదే సమయంలో పప్పు ఇనుము, గుండె ఆరోగ్యానికి ప్రయోజనకరంగా ఉంటుందని రుజువు చేస్తుంది. మీరు సమతుల్య ఆహారం కోరుకుంటే ఈ పప్పుధాన్యాలన్నింటినీ మీ ఆహారంలో చేర్చుకోండి. ప్రతిరోజూ వేర్వేరు పప్పుధాన్యాలను తినండి. తద్వారా శరీరానికి అన్ని పోషకాలు లభిస్తాయి.



## బరువు తగ్గేందుకు రైస్ ఎప్పుడు తినాలి..?

**తొలిఅడుగు, ఆరోగ్యం :** : అన్నం తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుందా లేదా అనేది చాలామందికి ఉన్న అనుమానం. మధ్యాహ్నం అన్నం తినడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. దీనివల్ల జీర్ణ ప్రక్రియ సరిగ్గా సాగుతుందట. రాత్రి వేళల్లో అన్నం తినడం బరువు పెరగడానికి దారితీస్తుంది అంటున్నారు. మరి ఎలా అని ఆలోచిస్తున్నారా..? అయితే ఇది మీకోసమే. మన రోజువారీ ఆహారంలో ఎన్ని తిన్న అన్నం తినంత తృప్తిగా అస్సలు ఉండదు. అయితే బరువు పెరుగుతారనే భయంతో చాలా మంది దీనిని పూర్తిగా మానేస్తుంటారు. కానీ సరైన సమయంలో సరైన రీతిలో తింటే ఆరోగ్యానికి హాని లేకుండా బరువు తగ్గడం సాధ్యమే అంటున్నారు నిపుణులు. మధ్యాహ్నం అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదట. ఎందుకంటే ఈ సమయంలో శరీరం శక్తివంతంగా పనిచేస్తుంది, జీర్ణ ప్రక్రియ సరిగ్గా జరుగుతుంది. ముఖ్యంగా బ్రౌన్ రైస్, రెడ్ రైస్, హెూల్ గ్రెయిన్స్ వంటి వాటిని తింటే శరీరానికి అవసరమైన ఫైబర్, మినరల్స్ అందుతాయి. ఇవి బరువు నియంత్రణలో సహాయపడతాయి అంటున్నారు నిపుణులు. చాలా మంది వైట్ రైస్ కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అయితే ఇందులో ఫైబర్ తక్కువగా ఉండటంతో బ్లడ్ షుగర్ లెవల్స్ పెరిగే ప్రమాదం ఉంటుంది. దీనికి బదులుగా బ్రౌన్ రైస్, రెడ్ రైస్ లేదా ఇతర సంపూర్ణ ధాన్యాలను ఎంచుకుంటే ఆరోగ్యానికి మంచిది. ఇవి కొవ్వును పెంచకుండా శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. బరువు తగ్గాలని అనుకునేవారు రాత్రి వేళల్లో అన్నం తినకూడదు. ఎందుకంటే, రాత్రి సమయంలో శరీరానికి పెద్దగా శక్తి అవసరం ఉండదు. బియ్యంలో స్టార్చ్ అధికంగా ఉండడం వల్ల అది ఫ్యాట్‌గా మారే అవకాశం ఉంటుంది. అయితే రాత్రి వేళల్లో అన్నం తినాలనిపిస్తే బ్రౌన్ రైస్ తీసుకోవడం ఉత్తమం. లేదా చపాతీలు, రోటీలు, సూప్స్, సలాడ్స్ వంటి తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిది. అన్నం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. అయితే సరైన రకం బియ్యం ఎంచుకుని సరైన సమయంలో తింటే బరువు తగ్గడంలో సహాయపడుతుంది. మధ్యాహ్నం వేళల్లో అన్నం తినడం మంచిది. రాత్రి వేళల్లో తినడం తగ్గిస్తే ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బ్రౌన్ రైస్, ఇతర సంపూర్ణ ధాన్యాలను తినడం ద్వారా మంచి ఫలితాలను పొందవచ్చు.



## గుప్పెడు తిని చూడండి.. రోగాలన్నీ పరార్!

**తొలిఅడుగు, ఆరోగ్యం ::** నానబెట్టిన శనగల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అందుకే వీటిని రోజూ ఉదయం ఖాళీ కడుపుతో తినాలని పెద్దలు చెబుతుంటారు. ఇలా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నానబెట్టిన శనగల్లో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేయడానికి, మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడతాయి. ఉదయం ఖాళీ కడుపుతో నానబెట్టిన శనగలు చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. నానబెట్టిన పప్పులో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు మంచి పరిమాణంలో లభిస్తాయి. ఇవి శరీరాన్ని శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. నానబెట్టిన శనగపప్పు తినడం వల్ల శరీరానికి పూర్తి పోషణ లభిస్తుంది. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అంటారు. నానబెట్టిన శనగపప్పులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. కడుపును శుభ్రపరుస్తుంది. నానబెట్టిన శనగల్లో కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇది రోజంతా శరీరాన్ని శక్తివంతంగా ఉంచుతుంది. ముఖ్యంగా వ్యాయామం చేసే లేదా శారీరక పని చేసే వారికి ఇవి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. శనగపప్పులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇది డయాబెటిస్ రోగులకు మంచి ఆహారంగా పరిగణించబడుతుంది. శనగపప్పులో కాల్షియం, మెగ్నీషియం, భాస్వరం ఉంటాయి. ఇవి ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడతాయి. నానబెట్టిన శనగపప్పును క్రమం తప్పకుండా తినడం వల్ల ఎముకల బలహీనత తొలగిపోతుంది. నానబెట్టిన శనగపప్పులో యాంటీఆక్సిడెంట్లు, అవసరమైన పోషకాలు ఉంటాయి. ఇవి శరీర రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి వ్యాధులను దూరంగా ఉంచుతాయి. శనగపప్పులోని ప్రోటీన్, జింక్, ఇతర ఖనిజాలు జుట్టు, చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతాయి. ఇది చర్మానికి సహజమైన మెరుపును ఇవ్వడంలో, జుట్టును బలోపేతం చేయడంలో సహాయపడతాయి.



## వాలెంటైన్స్ డే ప్రత్యేకంగా ఉండాలనుకుంటున్నారా..?

**తొలిఅడుగు, ఆరోగ్యం ::**ప్రేమికుల దినోత్సవం (వాలెంటైన్స్ డే) త్వరలో రాబోతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఎందరో యువత దీని కోసం ఎదురు చూస్తున్నారు. ఆత్మీయులకు తమ ప్రేమను తెలిపే సమయం కోసం వేచి ఉన్నారు. చాలామంది ఈ రోజున తమ ప్రేమను వ్యక్త పరుస్తుంటారు. ఇప్పటి వరకూ స్నేహితులుగా ఉన్నవారు ఈ రోజు నుంచి ప్రేమబంధంలోకి అడుగు పెడతారు. ఇప్పటికే పెళ్లయిన వారు సైతం ప్రేమికుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడానికి ప్లాన్ చేస్తారు. తమ జీవిత భాగస్వామితో సరదాగా గడపాలని కోరుకుంటారు. అయితే వాలెంటెన్స్ డే ను ఉత్సాహంగా జరుపుకోవాలంటే ముందుగా ప్రణాళిక వేసుకోవడం చాలా అవసరం. ఈ క్రింది తెలిపిన పద్ధతుల్లో మీకు నచ్చిన దాన్ని పాటించవచ్చు. ప్రేమికుల దినోత్సవాన్ని ఇంటిలోనే ఘనంగా జరుపుకోవడానికి ప్లాన్ చేసుకోవచ్చు. బయటకు వెళ్లకుండా సమయాన్ని ఇంటిలోనే గడపాలనుకునే వారికి ఇది మంచి ఎంపిక అవుతుంది. ముందుగా కొవ్వొత్తులు, పువ్వులు, ఇతర అలంకరణ వస్తువులతో ఇంటిని అలంకరించుకోవాలి. మీ జీవిత భాగస్వామికి ఇష్టమైన వంటలు, పాటలు, బహుమతులు అందజేసి ప్రత్యేకంగా సెలబ్రెట్ చేసుకోవచ్చు. వాలెంటెన్స్ డే సెలబ్రేషన్స్ కోసం కొందరు బయట ప్రాంతాలకు వెళ్లటానికి ఆసక్తి చూపుతారు. అలాంటి వారందరూ కొండలతో ఆహ్లాదకరంగా ఉండే ప్రదేశాలకు, నదులు, సముద్రాలు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లడానికి ప్లాన్ చేసుకుంటే బాగుంటుంది. మీ భాగస్వామికి హైకింగ్, సూర్యాస్తమయ ప్రదేశంలో సమయం గడపడం ఇష్టమైతే హిల్ స్టేషన్ ను సందర్శించవచ్చు. బీచ్ లు, నదీ తీర ప్రాంతాలు కూడా ఎంతో ఉత్సాహాన్ని కలిగిస్తాయి. మన జీవితంలో ఫొటోలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. కాలాన్ని వెనక్కి తీసుకువెళ్లగలిగే శక్తి వాటికి మాత్రమే ఉంది. వాలెంటైన్స్ డే ఆనందం కలకాలం గుర్తుండేలా ప్రసిద్ధ టూరిస్ట్ స్పాట్ కు మీ భాగస్వామిని తీసుకువెళ్లి ఫొటో షూట్ ప్లాన్ చేసుకోవచ్చు. ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లను ఏర్పాటు చేసుకోవచ్చు. నేటి ఉరుకులు, పరుగుల జీవితంలో క్షణం తీరక ఉండడం లేదు. ఉదయం నుంచి రాత్రి వరకూ పనులతో బిజీగా గడిపేస్తుంటారు. ఈ నేపథ్యంలో వాలెంటైన్స్ రోజు షాపింగ్, సరదా కార్యకలాపాలతో గడపాలని ప్లాన్ చేసుకోవచ్చు. మీ జీవిత భాగస్వామితో కలిసి షాపింగ్ చేయడం, ఆమెకు నచ్చిన వస్తువులు కొనడం, మంచి రెస్టారెంట్ లో భోజనం, ఆమెకు ఇష్టమైన సినిమాకు తీసుకువెళ్లడానికి ప్లాన్ చేసుకోవచ్చు. మీ నగరంలోని ఫేమస్ రెస్టారెంట్ లో డిన్నర్ , వీధి ఫుడ్ ను రుచి చూడడం.. ఇలా ఆ రోజు కొత్తగా డపటానికి ప్లాన్ చేసుకోవచ్చు. వాలెంటైన్స్ డే కోసం బడ్జెట్ ప్లాన్ చేసుకోవడం అన్నింటా ముఖ్యమైన విషయం. ఆర్థిక పరమైన ఇబ్బందులు లేకుండా ముందుగానే చూసుకోవాలి. మీ భాగస్వామికి మీ ప్రేమను వ్యక్తపర్చడానికి వాలెంటైన్స్ డే అత్యంత అనుకూలమైన సందర్భం. దీనికోసం పర్సనల్ రుణాలు తీసుకోవచ్చు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# యూత్‌కు పవర్‌ప్యాక్డ్‌గా 'లైలా'



తొలిఅడుగు, సినిమా: మాస్ కా దాస్ విశ్వక్ సేన్ నటించిన లేటెస్ట్ మూవీ 'లైలా'. ఈ సినిమాను దర్శకుడు రామ్ నారాయణ్ పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ చిత్రం ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఫిబ్రవరి 14న గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. విశ్వక్ సేన్ తొలిసారి ఈ సినిమాలో లేడీ గెటప్‌లో కనిపిస్తుండటంతో ఈ మూవీపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ఈ మూవీ పోస్టర్స్, టీజర్, సాంగ్స్ ఈ అంచనాలను మరింత పెంచాయి. ఈ నేపథ్యంలో టీమ్ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో చాలా గ్రాండియర్‌గా నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ "ట్రైలర్ అందరికీ నచ్చిందని అనుకుంటున్నా. కచ్చితంగా లైలా మిమ్మల్ని బాగా నవ్విస్తుంది. ట్రైలర్ బయటకు వచ్చింది కాబట్టి.. నాకంటే ట్రైలర్ ఎక్కువ మాట్లాడాలని అనుకుంటున్నా. ప్రీరిలీజ్ ఈవెంట్ ఉంది కాబట్టి అక్కడ మాట్లాడుతా. లైలా నుంచి నెక్స్ అటక్ పటక్ సాంగ్ రిలీజ్ అవుతుంది. ఆ సాంగ్ నేనే రాశా. అది కూడా మీకు నచ్చుతుంది. నేను ఈ సినిమాలో లేడీ గెటప్ వేసింది ఎంటర్‌టైన్ చేయడానికి. అందులో భాగంగానే కొన్ని డైలాగ్స్ ఉన్నాయి. యూత్‌కు పవర్‌ప్యాక్డ్‌గా సినిమా ఉంటుంది. ఫిబ్రవరి 14న అందరం థియేటర్లలో కలుద్దాం" అని చెప్పారు. డైరెక్టర్ రామ్ నారాయణ్ మాట్లాడుతూ "లైలా సినిమాలో పూర్తిగా ఎంటర్‌టైన్‌మెంట్ ఉంది. ప్రేక్షకులను కడుపుబ్బా నవ్విస్తుంది"అని తెలిపారు. నటి కామాక్షి భాస్కర్ల మాట్లాడుతూ "ఈ సినిమాలో నా క్యారెక్టర్ చాలా సర్‌ప్రైజింగ్‌గా ఉంటుంది. అందుకే టీజర్, ట్రైలర్‌లో ఎక్కడా చూపించలేదు. కామాక్షి అంటే చాలా ఇంటెన్స్ రోల్స్ చేస్తుందనే మార్క్ ఉంది. ఆ మార్క్‌కు తగ్గట్లే ఇందులో నా పాత్ర ఉంటుంది. ఆ క్రెడిట్ అంతా డైరెక్టర్ రామ్ నారాయణ్‌దే"అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాత సాహు గారపాటి, డ్యాన్స్ మాస్టర్ భాను పాల్గొన్నారు.

# అన్ని క్యారెక్టర్లకు న్యాయం చేస్తానంటున్న నాయిక


తొలిఅడుగు, సినిమా: తగ్గడాలు, పెరగడాల గురించి ఆలోచనలూ, మాటలూ వేస్ట్ అబ్బా.. దున్నేశామా? దూసుకుపోయామా? అన్నట్టుండాలి. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు ఉంటాం అలా? అని అంటున్నారు కీర్తి సురేష్. ఈ మాటలు ఎప్పుడన్నారు? ఎక్కడన్నారు? అని అడుగుతున్నారా? ఆమె చర్యలు ఊహాతీతం అంటున్నారు అబ్జర్వర్స్. అక్కా ఫస్ట్ లుక్ చూశారా? దిస్ ఇయర్ పవర్ హ్యాజ్ న్యూ నేమ్ అక్కా అంటూ పవర్‌ఫుల్‌గా కీర్తి సురేష్ కేరక్టర్‌ని రివీల్ చేశారు మేకర్స్. సౌత్ ఇండియాలో ఓ చోట జరిగే ఘటనల సమాహారంగా అక్కా సీరీస్ ని రూపొందిస్తోంది యష్ రాజ్ ఫిల్మ్స్. అక్కా కంటెంట్ గురించి హాట్ డిస్కషన్ జరిగినా, జరగకపోయినా కీర్తి సురేష్ లుక్స్ గురించి మాత్రం అందరూ కాస్త గట్టిగానే మాట్లాడుకుంటున్నారు. ఎక్కడికక్కడా ఏ మాత్రం పొంతన లేకుండా రోల్స్ సెలక్ట్ చేసుకుంటూ చెలరేగిపోతున్నారన్నది కొందరి నుంచి వినిపిస్తున్న కామెంట్. మరికొందరు మాత్రం హాట్‌నెస్ ఓవర్‌లోడెడ్ అని అంటున్నారు. ఆ మాటకొస్తే మహేష్తో మ మ మహేశా సాంగ్ నుంచే హద్దులు దాటేశారన్నది మరికొందరు చెబుతున్న మాట.

సర్కారు వారి పాటలో నటించడానికి ముందు కీర్తి సురేష్ అంటే పక్కింటమ్మాయి ఇమేజ్ మాత్రమే ఉండేది. కానీ మహేష్ తో సాంగులో స్టెప్పులేసినప్పుడు మాత్రం కీర్తిలోనూ పక్కా కమర్షియల్ హీరోయిన్ లక్షణాలున్నాయని అందరూ అనుకున్నారు. రీసెంట్‌గా బేబీ జాన్ చేసినప్పుడు కీర్తి ఈజ్ ద బెస్ట్ అని ఫిక్సయ్యారు. ఇప్పుడు అక్కా సీరీస్ ఫస్ట్ లుక్ చూసిన వారైతే ఫ్యూచర్‌లో కీర్తి సురేష్ ఇంకెంత గ్లామరస్‌గా కనిపిస్తారోనని మాట్లాడుకుంటున్నారు. కెరీర్ స్టార్టింగ్‌లో నిండైన వస్త్రధారణతో కనిపించిన కీర్తి, ఆఫ్టర్ మేరేజ్ మాత్రం పక్కా వెస్టర్న్ గర్ల్ గా మెప్పించడానికి ట్రై చేస్తున్నారు. అలాగని నటనకు స్కోప్ ఉన్న కేరక్టర్లకూ దూరం కావడం లేదు ఈ బ్యూటీ. ఇప్పటికైతే అన్నిటినీ బ్యాలన్స్ చేయడానికే ట్రై చేస్తున్నారు.



తొలిఅడుగు, సినిమా: నిన్నటిదాకా ఒక తీరు.. ఇవాళ ఇంకో తీరు అని అంటున్నారు డార్లింగ్ ప్రభాస్. కొత్త ఏడాది సరికొత్త రూల్స్ తో ముందుకు సాగుదామని ఫిక్సయ్యారు. అందులో భాగంగానే ఒన్ బై ఒన్ అంటున్నారు. హమ్మయ్య డార్లింగ్ డెసిషన్ వల్ల ఫస్ట్ బెనిఫిట్ నాకే అని ఊపిరి పీల్చుకుంటున్నారు మారుతి. ఇంతకీ డార్లింగ్ డెసిషన్ ఏంటి అంటారా? చూసేద్దాం వచ్చేయండి.. రాజా సాబ్ సినిమా టాకీ మొత్తం పూర్తయింది. జస్ట్ ఇంకో సాంగ్ మాత్రమే బ్యాలన్స్ ఉంది. ఆ సాంగ్‌ని కూడా ఇమీడియేట్‌గా పూర్తి చేస్తారు ప్రభాస్. సో, ప్రభాస్ తీసుకున్న నయా డెసిషన్ వల్ల మారుతి ఫుల్ సేఫ్. రాజా సాబ్ కంప్లీట్ కాగానే ఫౌజీ సెట్స్ కే వెళ్తారు డార్లింగ్. ఎట్ ఎ స్ట్రెచ్ 60 రోజుల కాల్షీట్ ఇచ్చేశారు ఈ మూవీకి. ఇక్కడ టాకీ పూర్తయ్యాక ఫారిన్‌లో పాటలను షూట్ చేయాలని ప్లాన్ చేస్తోంది ఫౌజీ టీమ్. ఆ తర్వాత స్పిరిట్‌కి ఫుల్ కాల్షీట్ కేటాయించాలన్నది ప్లాన్. దీని వల్ల ఆయా సినిమాల లుక్ విషయంలో డిస్టర్బెన్స్ ఉండదు. కేరక్టర్ మూడ్ నుంచి బయటకు వెళ్లాల్సిన అవసరం లేదన్నది డార్లింగ్ నిర్ణయం. సో, ఫౌజీ, స్పిరిట్ టైమ్‌లో అటూ ఇటూ చూడరన్నమాట యంగ్ రెబల్‌స్టార్.

# తండేల్ టాక్ ఎలా ఉందంటే..!




తొలిఅడుగు, సినిమా వరుస ఫ్లాప్స్ తో ఇబ్బంది పడుతున్న అక్కినేని నాగ చైతన్య.. ప్రస్తుతం ఆశలన్నీ తన 23 వ చిత్రం తండేల్ పైనే పెట్టుకున్నాడు. సవ్యసాచి, ప్రేమమ్ చిత్రాల డైరెక్టర్ చందూ మొండేటి డైరెక్షన్లో తెరకెక్కుతున్న ఈ మూవీ లో చైతూకు జోడిగా సాయి పల్లవి నటిస్తుండగా.. గీత ఆర్ట్స్ బ్యానర్ నిర్మిస్తుంది. 2018లో జరిగిన నిజ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా వాలెంటైన్ వీక్ సందర్భంగా ఈరోజు ఫిబ్రవరి 7న గ్రాండ్ గా విడుదలైంది. ఈ సినిమా నుండి ప్రతి సాంగ్ , టీజర్ , ట్రైలర్ ఇలా ప్రతిదీ సినిమాపై అంచనాలు పెంచేయడంతో సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అనే ఆసక్తి అందరిలో పెరిగింది. మరి ఆ ఆసక్తి తగ్గట్లే సినిమా ఉందా..? చైతు ఎలా చేసాడు..? సాయి పల్లవి తన యాక్టింగ్ తో మరోసారి మాయ చేసిందా..? చందు డైరెక్షన్ ఎలా ఉంది..? అనేది పబ్లిక్ టాక్ లో చూద్దాం. తండేల్ మూవీ ప్రీమియర్స్ ప్రపంచవ్యాప్తంగా ముగిశాయి. ఈ సినిమాకు అన్ని చోట్ల నుంచి పాజిటివ్ రిపోర్టులు వస్తున్నాయి. ఈ మూవీలో సాయిపల్లవి, నాగచైతన్య ఫెర్ఫార్మెన్స్ పీక్స్‌లో ఉంది. చందూ మొండేటి డైరెక్షన్ బాగుంది. సెకండాఫ్‌లో పాకిస్థాన్ ఎపిసోడ్స్ చాలా ఎమోషనల్‌గా ఉన్నాయి అని చెపుతున్నారు. తండేల్ సినిమాలో కీలక పాత్రలు రాజు, సత్య. రాజుగా నాగచైతన్య, సత్యగా సాయిపల్లవి నటించారు. ఈ సినిమా సత్య, రాజుల ప్రేమ కథ. వారిద్దరి మధ్య జరిగిన బలమైన ప్రేమ కథ ఈ సినిమాకు పునాది. పాకిస్థాన్ జైలు, ఇతర ఎమోషనల్ అంశాలు వీరి పాత్రల చుట్టూ అల్లుకున్నాయని అంటున్నారు. ఓవరాల్ గా ఫస్ట్ హాఫ్ పర్వాలేదనిపిస్తుంది.. సెకండాఫ్ అద్భుతంగా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నాగ చైతన్య, సాయి పల్లవి మరోసారి తమ అద్భుతమైన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారని అంటున్నారు. ఈ సినిమాలో నాగ చైతన్యను చూసి అంతా సర్ ప్రైజ్ అవుతారని.. అంతలా అద్భుతంగా నటించేశాడని అంటున్నారు.


# ప్రేమ, హారర్, కామెడీ అంశాలతో..



తొలిఅడుగు, సినిమా : మారిశెట్టి అఖిల్ హీరోగా, భానుశ్రీ హీరోయిన్‌గా శ్రీధన్ దర్శకత్వంలో ఎ.కె. టెక్ మార్కెటింగ్ మూవీ క్రియేషన్స్ పతాకంపై మారిశెట్టి శ్రీకాంత్ నిర్మించే నూతన చిత్రం చిత్రీకరణ ప్రారంభమైంది. అనకాపల్లి జిల్లా చోడవరం మండలంలోని నిర్మాత సొంత గ్రామమైన లక్ష్మీపురంలోని రామాలయంలో చిత్రీకరణ మొదలైంది. టైటిల్ నిర్ణయించాల్సిన ఈ చిత్రం ముహూర్తపు సన్నివేశానికి సీనియర్ నిర్మాత నట్టి కుమార్ క్లాప్ నిచ్చారు. ఈ సందర్భంగా నిర్మాత మారిశెట్టి శ్రీకాంత్ మాట్లాడుతూ "ఈ చిత్రం షూటింగ్ ఐదు రోజులపాటు జరుగుతుంది. ఇందులో భాగంగా ఒక పాట, ఒక ఫైట్ చిత్రీకరణ జరుపుతాం. ఆ తర్వాత హైదరాబాద్, విశాఖపట్నం, అరకు తదితర ప్రదేశాలలో షూటింగ్ చేస్తాం"అని చెప్పారు. దర్శకుడు శ్రీధన్ మాట్లాడుతూ "ప్రేమకథా చిత్రమిది. హారర్, కామెడీ అంశాలతో వైవిధ్యంగా దీనిని మలచబోతున్నాము"అని అన్నారు.

# డెసిషన్ తీసుకున్న ప్రభాస్ అంతా కొలిక్కి వచ్చేసినట్టేనా

దీన్ని బట్టి సలార్ సీక్వెల్ శౌర్యాంగపర్వం స్టార్ట్ కావడానికి మరింత సమయం పడుతుందనే క్లారిటీ వచ్చేసింది. నాగ్ అశ్విన్ కల్కి మూవీతో రెడీగా ఉంటే, కల్కి సీక్వెల్‌ని ముందుకు జరిపి, సలార్‌ని ఆ నెక్స్ట్ ప్లాన్ చేసినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదన్నది డార్లింగ్ కాంపౌండ్‌లో వినిపిస్తున్న మరో ముచ్చట. అప్పటి సంగతి అప్పటిది.. ఇప్పుడైతే ఇమీడియేట్‌గా న్యూ ఇయర్ రెసొల్యూషన్ అమల్లోకి వచ్చేయడం హ్యాపీ అంటున్నారు ఫ్యాన్స్.




# 2011 వర్ల్డ్ కప్ పై సచిన్ కామెంట్స్..




తొలిఅడుగు, : భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ఇటీవల తన ఆట జీవితంలో ఆసక్తికరమైన అనుభవాలను పంచుకున్నారు. భారత మాజీ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్, ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్‌లతో తాను కలిగిన అనుభవాలను వెల్లడిస్తూ, సెహ్వాగ్ గురించి ఒక హాస్యాస్పదమైన కథను చెప్పాడు. సెహ్వాగ్ గురించి మాట్లాడుతూ, "అతను ఎప్పుడూ నేను చెప్పినదానికి విరుద్ధంగా చేసేవాడు. నేను అతనిని కొన్నిసార్లు డిఫెన్స్ ఆడమంటే, అతను వెళ్ళి బౌలర్లను ధాటిగా ఎదుర్కొని భారీ షాట్లు ఆడేవాడు. అప్పుడు నేను మెల్లగా అతనికి విరుద్ధంగా చెప్పడం అలవాటుగా మార్చుకున్నాను. నేను చెప్పేది విని, సెహ్వాగ్ తాను చేయాలనుకున్నదే చేసేవాడు." అలాగే, 2011 ప్రపంచ కప్ ముందు యువరాజ్ సింగ్ కొంత నీరసంగా కనిపించాడని, ఆ సమయంలో అతనికి క్యాన్సర్ ఉన్న సంగతి తెలియదని టెండూల్కర్ గుర్తు చేసుకున్నాడు. "యువీని డిన్నర్‌కు పిలిచి, అతను ఎందుకు నీరసంగా ఉన్నాడని అడిగాను. అతను, 'పాజీ, నేను బంతిని సరిగ్గా టైమింగ్ చేయడం లేదు' అన్నాడు. నేను అతనికి బ్యాటింగ్ గురించి మర్చిపోయి ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టమని చెప్పాను. ఆ తర్వాత, అతనిలో మళ్ళీ ఉత్సాహం కనిపించింది" అని సచిన్ వెల్లడించారు. టెండూల్కర్ జట్టుగా ఒకరికొకరు అండగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. "మీరు మంచి ఫామ్‌లో ఉండవచ్చు, మరొకరు లేకపోవచ్చు. లేదా మరొకరు మంచి ఫామ్‌లో ఉంటే, మీరు ఉండకపోవచ్చు. కానీ జట్టుగా మీరు నమ్మకంతో కలిసి ఉండాలి." న్యూజిలాండ్‌తో టెస్ట్‌లో క్రిస్ కైర్న్స్ బంతిని రివర్స్ స్వింగ్ చేస్తున్న సందర్భాన్ని ఉదహరిస్తూ, "నేను, రాహుల్ ద్రవిడ్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు, కైర్న్స్ బంతిని రివర్స్ స్వింగ్ చేసేవాడు. నేల కారణంగా బంతి మెరిసే వైపు కనిపించేది కాదు. అప్పుడు రాహుల్‌తో కలిసి, 'నేను ఒక చేతిలో బ్యాట్ పెడతాను, నువ్వు బంతి కదలికను అంచనా వేయగలవా?' అని అడిగాను. మా మధ్య అవగాహనతోనే ఆ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొన్నాం," అని చెప్పాడు. సచిన్ ఈ ప్రసంగాన్ని రాష్ట్రపతి భవన్‌లో ఇచ్చారు, అక్కడ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తన ఆటోగ్రాఫ్‌తో కూడిన భారత టెస్ట్ జెర్సీని అందజేశారు. టెండూల్కర్ తన కుటుంబ సభ్యులు, భార్య అంజలి, కుమార్తె సారాతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# 'కేన్ మామ ఓ ఎమోషన్'..




తొలిఅడుగు, : తెలుగువారు ఎవరినైనా తొందరపడి అభిమానించరు, కానీ ఒకసారి నచ్చితే జీవితాంతం ఆరాధిస్తారు. కేన్ విలియమ్సన్ ఈ ప్రేమను అందుకుని "కేన్ మామ" అనే పేరును గర్వంగా స్వీకరించాడు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరఫున తన అద్భుత ప్రదర్శనతో, అణకువతో తెలుగు అభిమానుల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించాడు. తాజాగా, తన అభిమాన భారతీయులు ఇచ్చిన ఈ పేరు తనకు ఎంతో ఇష్టమని విలియమ్సన్ చెప్పడం క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయింది. అతను జట్టులో లేకున్నా, అభిమానుల గుండెల్లో మాత్రం ఎప్పటికీ "కేన్ మామ"గానే నిలిచిపోతాడు. మన తెలుగువారు ఎవరి విషయంలోనైనా తొందరపడి అభిమానించరు. కానీ ఒకసారి నచ్చితే మాత్రం ఆరాధించడం మొదలుపెడతారు. వారి పేరు ఎత్తితే చాలు, వాళ్లను తమ కుటుంబ సభ్యుల్లానే భావిస్తారు. సినిమా హీరోలు, క్రికెటర్ల విషయంలోనైతే ఈ భావోద్వేగం మరింత ఎక్కువ. ముఖ్యంగా, మన దేశీయ క్రికెటర్ల విషయంలో ఈ విధంగా ప్రేమను ప్రదర్శించడాన్ని తరచూ చూస్తూనే ఉంటాం. అయితే, భారత ఆటగాళ్లే కాకుండా విదేశీ క్రికెటర్లలోనూ మన తెలుగువారు ఎవరినైనా గాఢంగా అభిమానించారంటే, ఆ జాబితాలో ఇద్దరు మాత్రమే ఉంటారు – డేవిడ్ వార్నర్, కేన్ విలియమ్సన్. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో వీరిద్దరూ ఒక కాలం చక్కని ప్రదర్శన ఇచ్చారు. వారి ఆటతీరు మాత్రమే కాదు, వారు అభిమానులతో కలిసిపోయే తీరు కూడా ప్రత్యేకం. వార్నర్ అయితే తన డాన్స్‌లతో, సోషల్ మీడియా పోస్ట్‌లతో తెలుగు ప్రేక్షకులను అలరించాడు. అయితే కేన్ విలియమ్సన్ విషయంలో మాత్రం ప్రత్యేకమైన అనుబంధం ఏర్పడింది. తెలుగువారు ప్రేమగా "కేన్ మామ" అని పిలవడం మొదలుపెట్టారు. అది కేవలం పేరుకే పరిమితం కాకుండా, నిజంగా తమ కుటుంబ సభ్యుడిలానే భావించేవారు. తాజాగా, కేన్ విలియమ్సన్ స్వయంగా తన అభిమాన భారతీయుల గురించి మాట్లాడుతూ తనకు "కేన్ మామ" అనే పేరు బాగా నచ్చిందని చెప్పడం విశేషం. ప్రస్తుతం సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో దర్బన్ సూపర్ జెయింట్స్ తరఫున ఆడుతున్న విలియమ్సన్, తన సహచర ఆటగాడు హెన్రిచ్ క్లాసిన్‌తో ఓ సరదా చిట్‌చాట్‌లో పాల్గొన్నాడు.

# సోషల్ మీడియాలో చాహల్, ధనశ్రీల విడాకుల పుకార్లు



తొలిఅడుగు, : యుజ్వేంద్ర చాహల్-ధనశ్రీ వర్మ విడాకుల పుకార్లు మరోసారి వైరల్ కాగా, నటి జారా యెస్మిన్ పేరు అనుకోకుండా ఈ వివాదంలోకి వచ్చింది. జారా, చాహల్ తనను ప్రేమించాడన్న గాసిప్‌ను ఖండిస్తూ, తాము కేవలం అవగాహన కార్యక్రమంలో కలిసి పనిచేశామని స్పష్టం చేసింది. చాహల్-ధనశ్రీ మధ్య మనస్పర్థలు ఉన్నాయనే సంకేతాలు కనిపిస్తున్నా, ఇద్దరూ ఇప్పటి వరకు అధికారిక ప్రకటన చేయలేదు. అభిమానులు వీరి భవిష్యత్తు గురించి ఎదురు చూస్తుండగా, సోషల్ మీడియాలో ఈ విషయం హాట్ టాపిక్‌గా మారింది. భారత క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్, ఆయన భార్య ఇంటర్నెట్ ప్రముఖురాలు ధనశ్రీ వర్మ మధ్య విడాకుల పుకార్లు మళ్లీ తెరపైకి వచ్చాయి. గతంలోనే వీరి మధ్య విభేదాలు ఉన్నాయని, విడిపోవడానికి సిద్ధంగా ఉన్నారనే వార్తలు వినిపించినా, ఈసారి మరింత చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ పుకార్ల వెనుక మరో కోణం కూడా ఉంది. అదే నటి జారా యెస్మిన్ పేరు చాహల్‌తో అనుసంధానం చేయడం!

చాహల్ తనను ప్రపోజ్ చేశాడంటూ గాసిప్ విస్తరించడంతో జారా యెస్మిన్ చివరకు మౌనం వీడారు. ఆమె స్పష్టం చేసిన ప్రకారం, ఇది పూర్తిగా నిరాధారమైన పుకారు. కోవిడ్-19 లాక్‌డౌన్ సమయంలో, మాస్కులు ధరించడం, ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన కల్పించేందుకు చాహల్‌తో కలిసి ఆమె ఒక ఇన్‌స్టాగ్రామ్ లైవ్ సెషన్ చేశారు. ఆ సమయంలో, చాహల్ సరదాగా "ఎప్పుడైనా పెళ్లి చేసుకుని ఎవరినైనా ఆశ్చర్యపరచగలనని" వ్యాఖ్యానించగా, ఈ మాటలను తప్పుగా అర్థం చేసుకుని, చాహల్ తనను ప్రేమించాడన్న గాసిప్‌లు పుట్టుకొచ్చాయని జారా పేర్కొన్నారు. "ఆ లైవ్ సెషన్ తరువాత చాహల్ ఒక్కోసారి నాకు మెసేజ్ చేసినా, మా మధ్య ఎలాంటి వ్యక్తిగత సంబంధం లేదు. అతను ధనశ్రీని పెళ్లి చేసుకున్నప్పటికీ, అనవసరమైన పుకార్లను నాపై మోపడం బాధాకరం" అని ఆమె అన్నారు. క్రికెట్-డ్యాన్స్ ప్రపంచాల్లో పేరు తెచ్చుకున్న ఈ జంట 2020లో పెళ్లి చేసుకున్నారు. వారి ప్రేమకథ అందరికి ఆదర్శంగా ఉండేది. అయితే, ధనశ్రీ 2022లో తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్ నుండి "చాహల్" ఇంటిపేరును తీసివేయడంతో విడాకుల ఊహాగానాలు మొదలయ్యాయి. అప్పట్లో వారు దీనిని ఖండించినా, ఇటీవల మళ్లీ వీరి మధ్య మనస్పర్థలు ఉన్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇటీవల చాహల్-ధనశ్రీ ఒకరినొకరు ఇన్‌స్టాగ్రామ్‌లో అన్‌ఫాలో చేసుకోవడం, కలిసి ఉన్న ఫోటోలు షేర్ చేయడం మానేయడం, అలాగే చాహల్ పాత జంట ఫోటోలను తొలగించడం వంటి చర్యలు ఈ పుకార్లకు మరింత బలం చేకూర్చాయి. వీరు నిజంగా విడిపోతారా? లేదా కేవలం తాత్కాలికంగా విభేదాలు వచ్చినాయా? అనే ప్రశ్నలకు స్పష్టత రావాల్సి ఉంది.

# యశస్వి జైస్వాల్ వల్లే విరాట్ కోహ్లీని తొలగించారా ?

తొలిఅడుగు, :నాగ్‌పూర్‌లో భారత్, ఇంగ్లాండ్ మధ్య మూడు వన్డేల సిరీస్ ప్రారంభమైంది. ఇందుకోసం, రెండు జట్ల మధ్య టాస్ పడిన వెంటనే, ఇంగ్లాండ్ కెప్టెన్ జోస్ బట్లర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇదిలా ఉండగా, భారత కెప్టెన్ రోహిత్ శర్మ ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నానని చెప్పాడు. ఈ సమయంలో, అతను విరాట్ కోహ్లీని ప్లేయింగ్ ఎలెవన్ నుంచి దూరంగా ఉంచే వార్తను ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచాడు. ఈ మ్యాచ్‌లో ఆడుతున్న 11 మంది ఆటగాళ్ల గురించి భారత కెప్టెన్ మరో బిగ్ అప్‌డేట్ ఇచ్చాడు. హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్ ఈ మ్యాచ్‌లో వన్డేల్లో అరంగేట్రం చేస్తున్నారని చెప్పాడు. ఇలాంటి పరిస్థితిలో, యశస్వికి అవకాశం ఇవ్వడానికి కోహ్లీని ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత జట్టు సన్నద్ధం కావడానికి ఇదే చివరి సిరీస్. ఇటువంటి పరిస్థితిలో, టీం ఇండియా తన పూర్తి శక్తితో ఈ సిరీస్‌లోకి ప్రవేశించింది. కానీ, విరాట్ కోహ్లీ లాంటి ఆటగాడిని జట్టు నుంచి దూరం చేయడం ఆశ్చర్యకరం. అయితే, కోహ్లీకి మోకాలి సమస్య ఉందని కెప్టెన్ రోహిత్ శర్మ ప్రకటించాడు. అందుకే అతను ఈ మ్యాచ్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. టాస్ సందర్భంగా భారత కెప్టెన్ మాట్లాడుతూ, 'ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ ఆడకపోవడం దురదృష్టకరం. అతనికి మోకాలిలో నొప్పిగా ఉంది. అంటే విరాట్ యశస్వి వల్ల కాదు, గాయం వల్లే ఆటకు దూరంగా ఉండాల్సి వచ్చింది. అయితే, దానిలోని మరో కోణాన్ని మనం పరిశీలిస్తే, కెప్టెన్ రోహిత్ శర్మకు ప్రయోగం చేయడానికి ఇదే చివరి అవకాశం. యశస్వి జైస్వాల్ ఇటీవలి కాలంలో టెస్టులు, టీ20లలో కూడా మంచి ప్రదర్శన ఇచ్చాడు. దీనికి ఇప్పుడు వన్డేలలో కూడా అతనికి ప్రతిఫలం లభించింది. కానీ, అతను ఓపెనర్, అంటే రోహిత్ శర్మతో కలిసి ఓపెనర్‌గా దిగే శుభ్‌మాన్ గిల్‌ను పక్కన పెట్టాల్సి ఉంటుంది. కానీ, గిల్ లాంటి యువ ఆటగాడిని ప్రస్తుతం ప్లేయింగ్ ఎలెవన్ నుంచి దూరంగా ఉంచడం సరైనది కాదు. ఇటువంటి పరిస్థితిలో, కోహ్లీ లేకపోవడం వల్ల, గిల్, జైస్వాల్ కలిసి ఆడగలుగుతున్నారు. కోహ్లీ స్థానంలో గిల్ 3వ స్థానంలో బ్యాటింగ్ చేస్తున్నాడు.

